11-10-25 Samayam_Layout 1 10/11/2025 3:03 AM Page 1

S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 11 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 11 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు

## తక్షణం చెక్

- రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల
- సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

02



ఎనిమిదేళ్ల చిన్నారిపై

## లైంగికదాడి

- హైదరాబాద్‌లో దారుణ ఘటన
- సోదరుడి ముందే బాలికపై ఘాతుకం

02

# హైడ్రా భారీ ఆపరేషన్

5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు

భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా

హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది.



**హైదరాబాద్, అక్టోబర్ 10:** గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు.

మిగతా 2 లో

## హైడ్రా చర్యలతో దడ

మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటీ సీఎం

హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి విక్రమార్క

హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు.



2



## డీజీపీ ఎదుట మావోయిస్టుల లొంగుబాటు

ముగ్గురు కీలక నేతలు లొంగినట్లు వెల్లడి

.. వివరాలు 2లో

డ్రగ్స్‌దందా డబ్బులు

## ఆఫ్రికాకు..

- హవాలా రూపంలో తరలింపు
- రూ.3కోట్లు స్వాధీనం



.. వివరాలు 2లో

## భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

తాలిబాన్ విదేశాంగ మంత్రి



.. వివరాలు 2లో

# వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించాం

- రైల్వే జోన్, గూగుల్ డేటా ప్రాజెక్టులు
- 2028 నాటికి ప్రత్యేక సిటీగా వైజాగ్
- 15ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలే
- రూరల్, అర్బన్ పంచాయితీల ఏర్పాటుకు నిర్ణయం
- కేబినేట్ భేటీలో సీఎం చంద్రబాబు



**అమరావతి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు చాలా రకాలుగా ప్రయత్నాలు చేసామని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే.. దానిని మూతపడకుండా చేయగలిగామని చెప్పారు. ఏపీ కేబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటకు తీసుకుని రాగలిగామని పేర్కొన్నారు. వైజాగ్‌కు రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులను తీసుకువచ్చామని పేర్కొన్నారు. 2028 నాటికి వైజాగ్ దేశంలో ఒక ప్రత్యేక సిటీగా ఉండబోతుందని చంద్రబాబు

మిగతా 5 లో

# సీఐపై మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్

## మచిలీపట్నంలో ఉద్రిక్తత

వైసీపీ నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్నను అరెస్ట్ చేసిన పోలీసులు

మాట్లాడదామని పిలిపించి అరెస్ట్ చేశారంటూ నాని మండిపాటు

**అమరావతి:** ఓ వైసీపీ నేత అరెస్టు వ్యవహారం మచిలీపట్నంలో రాజకీయ దుమారం రేపింది. తమ పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారంటూ మాజీ మంత్రి పేర్ని నాని స్థానిక సీఐపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో పోలీస్ స్టేషన్ వద్ద కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే, వైసీపీ మచిలీపట్నం

మిగతా 5 లో






02

## చిత్తశుద్ధిలేని కాంగ్రెస్

ప్రజాక్షేత్రంలో పరువు తీసుకుందన్న ఈటెల



## దీపావళికి బాణాసంచా కాల్చనివ్వండి

సుప్రీంను అభ్యర్థించిన రాష్ట్రాలు

పర్యావరణహితమైన బాణసంచా కాల్చడానికి దీపావళి రోజు రాత్రి 8 నుండి 10 గంటల వరకు అనుమతి ఇవ్వాలని ఢిల్లీ, ఎన్సీఆర్ రాష్ట్రాలు సుప్రీంకోర్టును కోరాయి. పిల్లలు పండుగ జరుపుకోవడానికి, సంతోషంగా గడపడానికి ఈ అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

వివరాలు 4వ పేజీలో

మరియా కొరీనాకు

# నోబెల్



- వెనెజులా మహిళకు దక్కిన శాంతి బహుమతి
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నకు మొండిచేయి

02



# ఎనిమిదేళ్ల చిన్నారిపై లైంగికదాడి



**హైదరాబాద్, అక్టోబర్ 10:** హైదరాబాద్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. గంజాయి మత్తులో ఓ దుండగుడు 8 ఏళ్ల చిన్నారిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. దంపతులు హైదరాబాద్ సైదాబాద్ పరిధిలోని సింగరేణి కాలనీలో కూతురు(8), కుమారుడు(7) లతో నివసిస్తూ, కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. దంపతులిద్దరు కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఇద్దరు చిన్నారులను ఇంటికి పిలిచాడు ఓ యువకుడు. సోదరుడి ముందే బాలికపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాలిక అనారోగ్యానికి గురవ్వగా, తల్లిదండ్రులు చిన్నారి తమ్ముడిని నిలదీశారు. దీంతో ఆ బాలుడు జరిగిన విషయాన్ని చెప్పాడు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహాయంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి చేసిన పోలీసులు పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# మావోయిస్టుల లొంగుబాటు

**ముగ్గురు కీలక నేతలు లొంగినట్లు వెల్లడి**



**హైదరాబాద్, అక్టోబర్10:** తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట మావోయిస్టు కీలక నేతలు లొంగిపోయారు. కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోనీ (ఛత్తీస్‌గఢ్) మావోయిస్టు పార్టీ నుంచి బయటికొచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై.. అదే ఏడాది అజ్ఞాతంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీజీపీ వివరాలు వెల్లడించారు. పిడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి 35 ఏళ్లపాటు వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపును అందుకుని.. జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగరం మండలం తాటికాయల గ్రామానికి చెందిన మొగిలిచర్ల వెంకటరాజు(45) .. 11 ఏళ్ల వయసులోనే విప్లవగీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరారు. 1993లో నర్సంపేట దళంలో రిక్రూట్ అయి రాష్ట్రస్థాయి కమిటీలో వివిధ హోదాల్లో పనిచేశారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపును అందుకుని అతని భార్య తోడెం గంగతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇటీవల కాలంలో 403 మంది మావోయిస్టులు పోలీసులు ఎదుట లొంగిపోయారని డీజీపీ తెలిపారు.

# డ్రగ్స్ దందా డబ్బులు ఆఫ్రికాకు..

**హైదరాబాద్, అక్టోబర్ 10:** రాష్ట్రంలో డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ మరో ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. నైజీరియా డ్రగ్స్ ముఠా డబ్బు బదిలీ నెట్‌వర్క్‌ను ఛేదించింది. డ్రగ్స్ దందాకు సంబంధించి రూ.3 కోట్ల హవాలా డబ్బును ముంబయిలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ముఠాల డబ్బు బదిలీ చేస్తున్న దగ్గారం ప్రజాపతి అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు 25 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నకిలీ పాస్‌పోర్టులతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్ మనీ లాండరింగ్ చేస్తున్న కింగ్‌పిన్ దర్గారం ప్రజాపతిని ఈగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబైలో రూ.3 కోట్ల హవాలా డబ్బును ఈగల్ బృందం స్వాధీనం చేసుకుంది. నైజీరియా డ్రగ్ క్యారంటెల్‌కు డబ్బు సరఫరా చేసిన నెట్వర్క్‌ని పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. నకిలీ పాస్‌పోర్టులతో విదేశీయులు భారత్‌లోకి వస్తున్నట్లు ఈగల్ పోలీసులు గుర్తించారు.

# బీజేపీ కార్యకర్త ఆత్మహత్య



**యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 10:** యాదాద్రి జిల్లాలో ఓ బీజేపీ కార్యకర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీబీనగర్ పెద్ద చెరువులో దూకి ఉప్పల్‌కు చెందిన బీజేపీ కార్యకర్త రెవల్లి రాజు ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఈ ఆత్మహత్యకు గల కారణం అతను తన తల్లిని కొట్టడమే. కుటుంబంలో తలెత్తిన వివాదం కారణంగా రాజు తల్లిపై భౌతిక దాడికి పాల్పడ్డాడు. తన తల్లి కొట్టొద్దని వేడుకున్నా సరే విచక్షణ కోల్పోయి తల్లిని చెంప మీద కొట్టాడు. కాలితో తన్నాడు. అయితే ఈ సమయంలో అక్కడున్న వారు వారిస్తున్నా రాజు మాత్రం పట్టించుకోలేదు. ఈ తతాంగాన్నంతా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో క్షణాల్లోనే వైరల్‌గా మారింది. వీడియో వైరల్ కావడంతో తన పరువు పోయిందని.. తాను నలుగురిలో తల ఎత్తుకుని తిరగలేనంటూ మనోవేదనకు గురయ్యాడు. సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు బీజేపీ కార్యకర్త రాజు. ఆయన మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని భువనగిరి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఉప్పల్ పోలీస్ స్టేషన్లో మృతుడి భార్య మహిమ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయబ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది.



# హైడ్రా చర్యలతో ఆక్రమణదారుల్లో దడ

**మంచి ఫలితాలు ఇస్తోందన్న డిప్యూటీ సీఎం**

**హైటెక్స్ ప్రాపర్టీ షో ప్రారంభించిన భట్టి**




**హైదరాబాద్, అక్టోబర్ 10:** హైడ్రాతో కొంత భయం ఏర్పడినా ఫలితాలు కనిపిస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలు, చెరువులను హైడ్రా కాపాడుతోందని వివరించారు. దీంతో ఆక్రమణదారుల్లో భయం పెరిగిందని, ప్రభుత్వ భూములకు భరోసా దక్కిందని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్లలో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. మూసీ నది సుందరీకరణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డుతో నగర ముఖచిత్రం మార్చబోతున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను కలిసేలా దీని నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, అవకాశాలపై ప్రచారం బాధ్యత నరెడ్కోపై ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అన్నివైపులా హైదరాబాద్ అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని చెప్పారు. నరెడ్కో ఆధ్వర్యంలో హైటెక్స్‌లో ప్రాపర్టీ షో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి భట్టి విక్రమార్క శుక్రవారం ప్రారంభించారు. నరెడ్కో బ్రౌచర్‌ను వారు ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఇందులో పలు స్థిరాస్తి సంస్థల స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పడిపోయిందని ప్రచారం చేశారు. రాయదుర్గంలో ఎకరా రూ.177 కోట్ల ధర పలకడంతో నగర అభివృద్ధి ఎలా దూసుకుపోతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పర్యావరణ పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ బస్సులను నడిపిస్తున్నాం. భవిష్యత్తులో అన్నీ ఇవే ఉంటాయి. వీటికి పన్ను మినహాయింపులు కూడా ఇచ్చాం. మురుగునీటిని శుద్ధి చేయడానికి రూ.4 వేల కోట్ల వ్యయంతో ఎస్టీపీలను నిర్మించబోతున్నాం. నగరం నలువైపులా మెట్రోను విస్తరిస్తున్నాం. విద్య, వైద్య రంగంపై మరింత దృష్టిసారిస్తున్నాం. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో 100 స్కూళ్లను నిర్మించబోతున్నాం. ఇప్పటికే ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయి. నరెడ్కో ప్రతినిధులు సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్య రంగంపై పెద్దమొత్తంలో ఖర్చు చేయండి. విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కావొద్దు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేయండి. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లు, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుంది. మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు.

# సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

**రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల • సీఎం కీలక నిర్ణయం**



**హైదరాబాద్, అక్టోబర్ 10:** సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్టేక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

# అఫ్గాన్ గడ్డపై భారత్ వ్యతిరేక చర్యలను అనుమతించం

**తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** అఫ్గాన్ భూభాగంలో ఇతర దేశాలకు వ్యతిరేకంగా ఎలాంటి కార్యకలాపాలను అనుమతించబోమని తాలిబాన్ విదేశాంగ శాఖ మంత్రి అమిర్ ఖాన్ ముత్తకీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న ఆయన మీడియా సమావేశంలో పాక్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్ఘానిస్థానీల ధైర్యసాహసాలకు పరీక్ష పెట్టొద్దని కూడా గట్టి వార్నింగ్ ఇచ్చారు. కాబుల్‌లోని తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులను టార్గెట్ చేస్తూ పాక్ దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఆయన ఈ హెచ్చరిక చేశారు. అయితే, అఫ్ఘాన్ కేంద్రంగా చేసుకుని తమపై దాడులు చేస్తున్న ఉగ్రవాదుల తీరుతో సహనం నశించి ప్రతి దాడి చేస్తున్నామని పాక్ పేర్కొనడం గమనార్హం. పాక్ దాడులపై అఫ్ఘాన్ మంత్రి ముత్తకీ స్పందించారు. 'సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాలపై దాడులు జరిగినట్టు తెలుస్తోంది. పాక్ తప్పు చేస్తోంది. దాదాపు 40 ఏళ్ల తరువాత అఫ్ఘానిస్థాన్‌లో శాంతి నెలకొంది. అభివృద్ధి కనిపిస్తోంది. ఈ సమయంలో మా ధైర్యసాహసాలను పరీక్షించే ప్రయత్నం చేయొద్దు. ఇలా చేస్తే ఏం జరుగుతోందో రష్యా, అమెరికా, నాటోలను వెళ్లి అడగొచ్చు. అఫ్ఘాన్‌తో గేమ్స్ వద్దని వారు చెబుతారు' అని ముత్తకీ వార్నింగ్ ఇచ్చారు. సీమాంతర ఉగ్రవాదం అంశంలో గత కొన్ని నెలలుగా పాక్, అఫ్ఘానిస్థాన్ మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో తాలిబన్ ప్రభుత్వం భారత్‌కు దౌత్య బంధాలు మెరుగు పరుచుకునేందుకు ప్రయత్నించడం పాక్‌కు కంటగింపుగా మారింది. తాము పూర్తి మద్దతు ఇస్తామని భారత విదేశాంగ శాఖ మంత్రి భరోసా ఇచ్చారు.

# అలకబూనిన అంజన్ కుమార్ యాదవ్

**బుజ్జగించిన కాంగ్రెస్ పెద్దలు**

**కలసి పనిచేయాలని నిర్ణయం**



**హైదరాబాద్, అక్టోబర్ 10:** జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో అలకబూనిన మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌ను ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ బుజ్జగించారు. అంజన్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఏ పరిస్థితుల్లో టికెట్‌ను వేరే వాళ్లకు కేటాయించాల్సి వచ్చిందనే విషయాన్ని ఆయనకు వివరించారు. అనంతరం అంజన్‌తో పాటు పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ చర్యలతో మనస్తాపానికి గురైనట్లు అంజన్‌కుమార్ యాదవ్ తెలిపారు. కష్టకాలంలో పార్టీ వెంట ఉన్న తనను ఇప్పుడు పక్కనపెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో నేను చాలా సీనియర్ నేతను. నేనెప్పుడూ ఓడిపోలేదు.. అందరూ కలిసి ఓడగొట్టారు. నాకు టికెట్ ఇస్తే గెలిచేవాడిని. కరోనాతో వెంటిలేటర్‌పై వైద్యం చేయించుకున్నా. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేశాను. కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టాను. రెండు సార్లు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశాను. రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే నా ముఖ్య ఉద్దేశం అని అంజన్‌కుమార్ అన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అందరూ జూబ్లీహిల్స్‌లో అంజన్‌కుమార్ యాదవ్ పోటీచేయాలని భావించారని.. అధిష్ఠానం వేరేవాళ్లకు టికెట్ కేటాయించిందన్నారు. కరోనా సమయంలో అంజన్‌కుమార్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని.. ఆయన కూడా కరోనా బారిన పడ్డారని చెప్పారు. నగరంలో కాంగ్రెస్‌కు పెద్దదిక్కుగా ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని, అంజన్ సారథ్యంలోనే ఎన్నికల్లో పార్టీ ముందుకు వెళ్తుందని తెలిపారు. ఉప ఎన్నికలో అందరం కలిసి పనిచేస్తామని పొన్నం పేర్కొన్నారు.

11-10-25 Samayam_Layout 1 10/11/2025 3:03 AM Page 3



# ఆ పార్టీల జీన్స్ ఒక్కటే

- బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం
- పార్టీ సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్



**హైదరాబాద్, అక్టోబర్ 10:** బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్దంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లేవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని రాంచందర్ రావు ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు.



# కొట్లాడడమే జాగృతి లక్ష్యం

## ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం

### జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు

**హైదరాబాద్, అక్టోబర్ 10:** జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుందని.. అదే విధంగా పిడికిలెత్తి పోరాటం చేయాల్సి ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పోరాటాలు జాగృతి రక్తంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన నిలబడ్డామని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో పలువురు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి తమ సంస్థలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు రూ. 2,500 నెలకు ఇస్తామని మోసం చేసిందని.. అందుకోసం కొట్లాడాలంటూ సంస్థలోని సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అది కూడా ఆగిపోయిందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. అడబిడ్డలకు కిట్ల సాధన కోసం ప్రభుత్వంపై కొట్లాడాలని సూచించారు. పేదింటి బిడ్డ పెళ్లికి ఇస్తానన్న తులం బంగారం కోసం కొట్లాడుదామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలంటూ గద్దెనెక్కి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ బిల్లు తెస్తామని.. తీసుకు రాలేనందుకు కు జాగృతి ఆధ్వర్యంలో కొట్లాడదామని పేర్కొన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

# రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం

## పోలీసులపై చర్యలకు

### మానవహక్కుల కమిషన్ ఆదేశం

నల్గొండ,అక్టోబర్ 10: దామరచర్ల మండలం వాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యూరియా కోసం ధర్నా చేసినందుకు గిరిజన రైతు సాయి సిద్దును పోలీసులు విచక్షణారహితంగా కొట్టిన విషయం తెలిసిందే. అయితే అతనిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, సాయి సిద్దు భార్యను కులం పేరుతో దూషించారని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు సామాజికవేత్త రేవంత్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన జాతీయ మానవ హక్కుల కమిషన్ పోలీసులపై చర్యలు తీసుకుంది. సాయి సిద్దుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్‌ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని ఎస్పీకి మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ సంఘటనపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెల్లడించింది.



# ఏసీబీ వలలో చిక్కిన లాలాగూడ విద్యుత్ అధికారి

## 15వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత



**హైదరాబాద్, అక్టోబర్ 10:** తెలంగాణలో ఏసీబీ అధికారులు దూకుడు పెంచారు. అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటున్నారు. తాజాగా శుక్రవారం హైదరాబాద్ లాలాగూడ సబ్‌డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ భూమిరెడ్డి సుధాకర్ రెడ్డిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రూ.15 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ సిటీ రేంజ్ యూనిట్-2 అధికారుల చేతిలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబట్టారు. సింగిల్ ఫేజ్ మీటర్ నుంచి త్రీ ఫేజ్ మీటర్ అప్‌గ్రేడ్ కోసం ఓ వ్యక్తి నుంచి లంచం డిమాండ్ చేశాడు సుధాకర్ రెడ్డి. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. పక్కా ప్లాన్ ప్రకారం.. ఫిర్యాదు దారు నుంచి లంచం స్వీకరించిన వెంటనే ఏసీబీ అధికారులు నగదు స్వాధీనం చేసుకున్నారు. భూమిరెడ్డి సుధాకర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అలాగే శుక్రవారం ఉదయం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్‌లో ఇందిరమ్మ బిల్లు శాంక్షన్ కోసం పంచాయతీ సెక్రటరీ అనిల్ 10 వేలు డిమాండ్ చేశాడు. మధురానగర్‌లో ఉండే శ్రీకాంత్ నుంచి రూ.10 వేలు పంచాయతీ సెక్రటరీ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గురువారం నల్గొండ జిల్లాలో కూడా ఏసీబీ రైడ్స్‌లో ఏకంగా తహసీల్దార్ దొరికిపోయాడు. భూమిని మ్యుటేషన్ చేసేందుకు రూ. 10 లక్షలు డిమాండ్ చేసి.. మొదటి విడత కింద రూ. 2 లక్షలు తీసుకున్న నల్గొండ జిల్లా చిట్యాల తహసీల్దార్ కృష్ణను ఏసీబీ ఆఫీసర్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న సంగతి తెలిసిందే.

# వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

**పెద్దపల్లి, అక్టోబర్10:** తెలంగాణ వ్యాప్తంగా చైన్ స్నాచింగ్ కేసులు ఎక్కువవుతున్నాయి. ఒంటరిగా వెళ్తున్న మహిళలను, వృద్ధురాళ్లను టార్గెట్ గా చేసుకుని చైన్లు లాక్కెళ్తుతున్నారు. కొందరు మాయమాటలు చెప్పి నమ్మించి బంగారు చైన్లు లాక్కెళ్తున్నారు. తాజాగా శుక్రవారం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధురాలిని పెన్షన్ వచ్చిందని నమ్మించి మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లాడు ఓ దుండగుడు. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా ధర్మారంలో చోటు చేసుకుంది. ధర్మారం మండల కేంద్రానికి చెందిన బుదారపు శంకరమ్మ(67) ఉదయం ధర్మారం మెయిన్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తుండగా ఓ వ్యక్తి వచ్చి పరిచయం చేసుకున్నాడు. నీకు రూ. 4000 రూపాయల పెన్షన్ మంజూరు అయ్యిందని ఫోటో అప్లోడ్ చేయాలని నమ్మించి వృద్ధురాలిని పక్కకు తీసుకెళ్లాడు. మెడలోని బంగారు పుస్తెల తాడు ఫోటోలో కనిపిస్తే పెన్షన్ రాదని చెప్పడంతో శంకరమ్మ తన పుస్తెల తాడు తీసి అతని చేతిలో పెట్టింది. దీంతో ఒక్కసారిగా సదరు వ్యక్తి బంగారు పుస్తెల తాడు తీసుకుని పరారయ్యాడు. దీంతో లబోదిబోమంటూ మోసపోయిన వృద్ధురాలు ధర్మారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు అక్కడ ఉన్న మొబైల్ షాపులోని సీసీ ఫుటేజీ ఆధారంగా దొంగ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్

## ప్రజాక్షేత్రంలో పరువు తీసుకుందన్న ఈటెల



**కరీంనగర్, అక్టోబర్ 10:** బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర్ఖంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు. రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని పట్టుబడ్డారు. హామీ ఇచ్చే ముందు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లోపు పాత సర్పంచ్‌లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీ డిమాండ్ చేశారు. 'హుజురాబాద్‌లో బీ ఫామ్స్ నేనే ఇస్తా.. ఇక్కడ నేను 25 ఏళ్లుగా లీడర్‌ను.. నేను కాకుండా బీ ఫామ్స్ ఇంకెవరు ఇస్తారు' అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు.

# గాజా శాంతి ప్రణాళికకు ఓకే

- ఆమోదించిన ఇజ్రాయిల్ కేబినేట్
- ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రసంగానికి ట్రంప్‌కు ఆహ్వానం




**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** గాజా శాంతి ప్రణాళికను ఇజ్రాయిల్ కేబినెట్ శుక్రవారం తెల్లవారుజామున ఆమోదించింది. ఇది మధ్యప్రాచ్యాన్ని అస్థిరపరిచిన రెండేళ్ల వినాశకరమైన యుద్ధాన్ని ముగించే దిశగా కీలకమైన అడుగుగా భావించాలి. బందీలను విడుదల చేసే ఒప్పందం మేరకు క్యాబినెట్ ఆమోదించిందని ప్రధాని నెతన్యాహూ కార్యాలయం నుండి విడుదలైన సంక్షిప్త ప్రకటన తెలిపింది. అయితే ఈ ప్రణాళికలోని ఇతర అంశాలను ప్రస్తావించలేదు. కేబినెట్ ఓటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా ఇజ్రాయిల్ దాడులు కొనసాగాయి. గురువారం ఉత్తర గాజాలో పేలుళ్లు కనిపించాయి. గాజా నగరంలోని ఒక భవనంపై జరిగిన దాడిలో సుమారు ఇద్దరు మరణించగా, 40మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నారని పాలస్తీనా పౌర రక్షణ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో సుమారు 11 మంది పాలస్తీనియన్లు మరణించగా, 49మంది గాయపడి ఆస్పత్రులను చేరుకున్నారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత రెండేళ్లుగా ఇజ్రాయిల్ గాజాపై జరిపిన దాడిలో 67,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. సుమారు 1,70,000 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల్లో అత్యధికశాతం మంది మహిళలు, చిన్నారులే పేర్కొంది. ఇకపోతే చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడానికి కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై ఇజ్రాయెల్ ప్రశంసలు కురిపించింది. తమ పార్లమెంట్ కు వచ్చి ప్రసంగించాల్సిందిగా ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమిర్ ఒహన అమెరికా అధ్యక్షుడిని ఆహ్వానిస్తూ లేఖ రాశారు. అందులో ట్రంప్‌ను యూదులకు గొప్ప మిత్రుడిగా అభివర్ణించారు. ట్రంప్‌ను ఆహ్వానిస్తూ.. వైట్‌హౌస్‌కు రాసిన లేఖను అమిర్ ఒహన సోషల్ మీడియాలో పంచుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న తమ పౌరులు విడుదలయ్యే విషయంలో ట్రంప్ చూపిన చొరవను అమిర్ ఒహన ప్రశంసించారు. తమ సైనికుల త్యాగం, ప్రధాని నెతన్యాహు సంకల్పం, ఆయనకు ట్రంప్ ఇచ్చిన మనోధైర్యం వల్లే ఈ విజయం సాధించామన్నారు. ట్రంప్ నాయకత్వంలో అమెరికా మిలిటరీ నైతిక విలువల్లోనూ సూపర్ పవర్‌గా నిలిచిందని కొనియాడారు. బలంతో శాంతిని సాధించొచ్చని అమెరికా అధ్యక్షుడు నిరూపించారన్నారు. 2008లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఇజ్రాయెల్‌లో పర్యటించిన అనంతరం.. అమెరికా అధ్యక్షుడి స్థానంలో ఉన్నవారు తమ దేశానికి వచ్చి, ప్రసంగించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన బంధాలకు ఈ ఆహ్వానం నిదర్శనమన్నారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య సుదీర్ఘ యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇజ్రాయెల్-హమాస్ తాజాగా అంగీకరించాయి. బందీలు, ఖైదీల విడుదలకు సమ్మతించాయి. ఇజ్రాయెల్, హమాస్ ఒప్పందంపై తొలుత ట్రంప్ ప్రకటన చేశారు. యుద్ధం ముగింపు తొలి దశ ప్రణాళికకు ఆ రెండు వర్గాలు అంగీకరించాయని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం- హమాస్ చెరలోని బందీలంతా అతి త్వరలో విడుదలవుతారు. గాజా నుంచి ఇజ్రాయెల్ క్రమంగా తన బలగాలను ఉపసంహరించుకుంటుంది. బలమైన, మన్నికైన, శాశ్వత శాంతికి ఈ చర్యలు తొలి అడుగులవుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఒప్పందం విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ధ్రువీకరించారు. గాజాలో యుద్ధం ముగింపునకు బాటలు పరిచే ఒప్పందానికి తాము సమ్మతి తెలిపామని హమాస్ సైతం స్పష్టం చేసింది.

# బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బీజేపీ

## బిల్లుకు అడ్డుపడిందే బీజేపీ కూనంనేని

**హైదరాబాద్, అక్టోబర్ 10:** బీసీ రిజర్వేషన్ల అంశంలో అసల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీ బిల్లుకు మేం మద్దతిచ్చాం.. కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50శాతం దాటొద్దని తీర్పు ఉంది. 9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలుచేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపా పైనే ఉందన్నారు. కానీ డొంకతిరుగుడు రాజకీయాలతో ప్రజలను పార్టీ నేతలు గందరగోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి. అన్ని పార్టీల నేతలను దిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీలతో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాలన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్ల విషయంలో దేశవ్యాప్తంగా ముందడుగు పడుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. అలాగే బిజెపి నయవంతచక రాజకీయాలను ఎండగట్టాల్సి ఉందన్నారు.



## సంపాదకీయం



# శాంతికాముకులు ట్రంప్‌లాగా ఉండరు!

ప్రపంచ ప్రజలు ఎవరు కూడా యుద్ధాలను కోరుకోవడం లేదు. ఘర్షణలను ఆహ్వానించడం లేదు. ప్రశాంతంగా బతకాలని కోరుకుంటున్నారు. ఇస్లామిక్ ఉగ్రవాదులు తప్ప మిగతా ప్రపంచమంతా ఇదే కోరుకుంటోంది. ఈ క్రమంలో కేవలం ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసమే ట్రంప్ ప్రయత్నించడం వెర్రితనం తప్ప మరోటి కాదు. వాణిజ్య సుంకాలతో ప్రజలను అస్థిరంలోకి నెట్టిన ట్రంప్ ఎప్పిటకీ శాంతి కాముకుడు కాదు. బలవంతంగా గాజా, హమాస్ మధ్య శాంతి కుదిరినా అది ట్రంప్ ఖాతాలో వేయలేం. తనను తాను శాంతిదూత అని చెప్పుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కేవలం నోబెల్ ప్రైజ్ కోసమే విన్యాసాలు చేస్తున్నారు. యుద్ధాలే కాదు..ఆర్థిక యుద్ధాలు కూడా యుద్ధం కిందకే వస్తాయని ట్రంప్ తెలుసుకోవాలి. భారత్, పాక్ యుద్ధం సహా ఏడు యుద్ధాలు ఆపానని, ఈ ఏడాది తనకు నోబెల్ బహుమతి రావలని, లేదంటే అమెరికాను అవమానించినట్లేనని బెదిరింపులకు దిగుతున్నారు. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుంచే తనకు పీస్ ప్రైజ్ ఎందుకు దక్కదంటూ, తాను అన్ని విధాల అర్హుడినని ప్రకటిస్తూ వస్తున్నారు. ఈ ఏడాదికి నోబెల్ బహుమతుల ప్రకటన మొదలైన తర్వాత ట్రంప్ మరింత బలంగా డిమాండ్ వినిపించారు. గాజాలో శాంతికి అమెరికా ప్రతిపాదించిన 20 సూత్రాల ప్రణాళికను ఇజ్రాయెల్, హమాస్ అంగీకరించాయని, కాల్పుల విరమణకు సంతకాలు చేసిన తర్వాత నోబెల్ శాంతి బహుమతికి తన పేరు ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. పాక్, ఇజ్రాయెల్ వంటి దేశాలు ట్రంప్‌ను శాంతి బహుమతికి నామినేట్ కూడా చేశాయి. అయితే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ బహుమతికి ట్రంప్ అసలు అర్హుడేనా అన్న చర్చ సర్వత్రా జరుగుతున్నది. ఎందుకంటే పాలస్తీనా దురాక్రమణకు ఇజ్రాయెల్‌ను ఎగదోస్తున్నదే అమెరికా కాబట్టి ప్రపంచ ప్రజలకు అనుమానాలు ఉన్నాయి.. ఇక రష్యాపై పోరుకు ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలు సరఫరా చేస్తున్నది కూడా అగ్రరాజ్యమే కావడం గమనార్హం. అదేవిధంగా అఫ్ఘనిస్థాన్‌లో తాము నిర్మించిన ఎయిర్ బేస్‌ను బలవంతంగానైనా ఆక్రమిస్తామని, కెనడా కూడా అమెరికా భూభాగమేనని, దానిని తమ దేశంలో మరో రాష్ట్రంగా గుర్తిస్తామని ట్రంప్ ఇప్పటికే ప్రకటనలు చేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే వాణిజ్య సుంకాలతో ప్రపంచానికి కంటిమీద కునుకు లేకుండా చేశారు. అలాగే వీసాల విషయంలోనూ, గ్రీన్ కార్డుల విషయంలోనూ నానా గడ్డీ కరుస్తున్నారు. అలాంట ప్పుడు ట్రంప్ శాంతిదూత ఎప్పటికీ కాలేడు. అయితే హమాస్, ఇజ్రాయిల్ ఒప్పందం వల్ల శాంతి నెలకొంటే ప్రపంచానికి అంతకన్నా కావాల్సింది ఏమీ లేదు. వేలాదిగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం.అందుకే శాంతి ప్రణాళిక అమలుకు హమాస్, ఇజ్రాయిల్ చేసుకున్న ఒప్పందాన్ని భారత్‌సహా పలు ప్రపంచ దేశాలు స్వాగతించాయి. ఇయు, బ్రిటన్, కెనడా, బ్రిటన్, న్యూజిలాండ్, ఇరాన్, ఇటలీ, లెబనాన్, రష్యా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్ సహా పలు దేశాలు ఈ ఒప్పందాన్ని స్వాగతిం చిన వాటిలో ఉన్నాయి. మారణకాండకు స్వస్తి చెప్పే చొరవను, కార్యాచరణను ఎల్లప్పుడూ స్వాగతిస్తామని ఇరాన్ పేర్కొంది. గాజాలో శాంతి స్థాపనకు ఇదొక విశిష్ట అవకాశమని ఇటలీ ప్రధాని మెలొని వ్యాఖ్యానిం చారు. శాశ్వత కాల్పుల విరమణ దిశగా ఈ తొలి ఒప్పందం ముందడుగు అని లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ స్పందిస్తూ రాజకీయ పరిష్కారానికి ఈ శాంతి ప్రణాళిక మార్గం వేస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఒప్పందం కుదరడం ఆనందించదగ్గ విషయమే కానీ, ఈ ఒప్పందం అమలు ఎలా వుంటుందో చూడడమే చాలా కీలకమని రష్యా పేర్కొంది. ఈ ప్రయత్నాలకు కచ్చితంగా మద్దతిస్తామని క్రెమ్లిన్ తెలిపింది. తాజా పరిణామాలను సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ స్వాగతిస్తూ న్యాయమైన, సమగ్రమైన శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నాయి. ఇకపోతే ఇజ్రాయిల్, హమాస్ ఆమోదించిన శాంతి ప్రణాళిక తొలి దశలో భాగంగా హమాస్ 20 మంది బందీలను విడుదల చేస్తుంది. చనిపోయిన 27 మంది మృతదేహాలు కూడా అప్పగిస్తుంది. అటు ఇజ్రాయిల్ చెరలో ఉన్న రెండు వేల మంది పాలస్తీనా ఖైదీలు కూడా విడుదలవుతారు. ఇజ్రాయిల్ విడుదల చేయాల్సిన ఖైదీల జాబితాను ఇప్పటికే హమాస్ అందజేసింది. బలమైన, సుస్థిరమైన, దీర్ఘకాలిక శాంతి స్థాపన దిశలో తొలి చర్యగా ఇజ్రాయిల్ గాజా నుండి తన దళాలను ఉపసంహరించుకుంటుందన్నారు. మధ్యవర్తిత్వం నెరపిన ఖతార్, ఈజిప్ట్, టర్కీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్యం÷-ర కల్పించేందుకు కట్టుబడి వున్నామని హమాస్ పునరుద్ఘాటించింది. పాలస్తీనా వాసుల త్యాగాలు వృథా పోవని పేర్కొంది. మధ్యవర్తులకు, ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపింది. ఇది ఇజ్రాయిల్‌కు గొప్ప రోజని ప్రధాని బెంజిమిన్ నెతన్యాహూ వ్యాఖ్యానించారు. ఒప్పందం కుదరడంలో కీలక పాత్ర పోషించిన ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. గాజాలో శాంతి ఒప్పందం కుదిర్చేందుకు అమెరికా, ఖతార్, ఈజిప్ట్, టర్కీ దేశాల మధ్యవర్తిత్వ ప్రయత్నాలను ఐక్యరాజ్య సమితి (యుఎన్‌ఒ) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ కొనియాడారు. ఒప్పందాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ఐక్యరాజ్య సమితి మద్దతు ఇస్తుందని, మానవతా సాయాన్ని పర్యవేక్షిస్తుందని ఆయన తెలిపారు. మొత్తంగా గాజాలో శాంతిని అందరూ కోరుకుంటున్నారు. గాజాను అడ్డం పెట్టుకుని ట్రంప్ మాత్రం నోబెల్ బహుమతి కోరుకుంటున్నారు.

# మరియా కొరీనాను వరించిన నోబెల్ శాంతి

- ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటంతో పురస్కారం
- అమెరికా అధ్క్షుడు ట్రంప్ శాంతి ఆశలు గల్లంతు




**స్వీడన్, అక్టోబర్ 10:**ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2025 మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ వెల్లడించింది. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ నిలువగా.. జోసెఫ్ రాట్‌బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోను వరించింది. ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాటానికి గాను ఆమెను ఈ బహుమతికి ఎంపిక చేశారు. నోబెల్ శాంతి బహుమతికి మరియా కొరినా ఎంపిక కావడంతో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ బహుమతిపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ట్రంప్ అధ్యక్ష పీఠంపై ఎక్కిన నాటి నుంచి తహతహలాడిపోతున్నారు. ఆ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పీవోకేతోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేపట్టింది. కొన్ని గంటల తర్వాత ఈ దాడులు ఆగిపోయాయి. దీంతో ఈ దాడులు తన ఆదేశాలకు అనుగుణంగానే ఆగిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ వేదికల మీద నుంచి పలు సందర్భాల్లో ప్రపంచానికి చాటే ప్రయత్నాన్ని చేశారు. కానీ ట్రంప్ చేసిన ఈ తరహా వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా తొసిపుచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా గాజా-హమాస్ యుద్ధవిరమణకు ఒత్తిడి తెచ్చారు. అయినా ఆశలు దక్కలేదు.

# కఫ్ సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్

## విచారణ కోరుతూ వేసిన పిల్ కొట్టివేత

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** దగ్గు సిరప్ మరణాలపై జ్యుడీషియల్ కమిషన్ లేదా నిపుణుల కమిటీతో స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యాయవాది, పిటిషనర్ విశాల్ తివారీ తన కెరీర్‌లో ఎన్నిసార్లు పిల్‌లు దాఖలు చేశారని ప్రశ్నించింది. ప్రస్తుతం నిషేధించబడిన కోల్డ్రిఫ్ సిరప్ తయారీ సంస్థ ఉన్న మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పరస్పరం నిందించుకుంటూ, విమర్శలకు దిగుతున్నాయని, వాటి దర్యాప్తులో ఎటువంటి గణనీయమైన చర్యలు తీసుకోకుండానే సమయం వృథా అవుతోందని తివారీ అన్నారు. తివారీ కేంద్రీకృత దర్యాప్తును కోరారు. ఎఫ్ఐఆర్‌లను సిబిఐకి బదిలీ చేయాలని న్యాయవాది పిటిషన్‌లో కోరారు. పరిశ్రమల్లో వినియోగించే విషపూరిత రసాయనమైన డైఇథిలిన్ ÷-లగైకాల్ కలిగిన కలుషితమైన దగ్గు సిరప్‌ల తయారీ, నియంత్రణ, పరీక్ష మరియు పంపిణీపై సమగ్ర విచారణ జరపాలని, ఔషదాల తయారీకి తగిన సూచనలు జారీ చేయాలని పిటిషన్ కోరింది. కోల్డ్రిఫ్ స్టాక్‌ను స్వాధీనం చేసుకోవాలని, వాటి పంపిణీ, విక్రయాలను నిలిపివేయాలని కోరింది. మధ్యప్రదేశ్‌లో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌తో 22మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ సిరప్‌ను సూచించిన ప్రభుత్వ వైద్యుడిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. అతనిపై మరియు తమిళనాడుకి చెందిన సిరప్ తయారీదారుపై కేసు నమోదు చేశారు.



# పాక్‌కు కొత్తగా ఆయుధ సరఫరా ఏదీ లేదు

## పాత ఒప్పందాల్లో ఏవైనా ఉంటే అందిస్తున్నాం

## అగ్రరాజ్యం అమెరికా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 10: పాక్‌కు కొత్తగా ఎలాంటి ఆయుధాలను సరఫరా చేయడం లేదని అమెరికా తెలిపింది. గతంలో చేసుకున్న ఒప్పందాల్లో మిగిలినవి ఏవైనా ఉంటే సరపరా చేస్తున్నామని పేర్కొంది. గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల విషయంలో పాకిస్థాన్‌కు ఆయుధశక్తిని కొత్త పెంచింది లేదని అమెరికా స్పష్టం చేసింది. అత్యాధునిక క్షిపణులను పాక్‌కు ఇచ్చేందుకు అగ్రదేశం ఆమోదం తెలిపిందంటూ మీడియాలో వెలువడిన కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. వాటిపై భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం స్పష్టత ఇచ్చింది. అవన్నీ తప్పు అని తేల్చింది. గతంలో చేసుకొన్న ఒప్పందంలో ప్రస్తావించిన ఇప్పటికే ఉన్న సామర్థ్యాలకు అనుగుణంగానే డెలివరీలు ఉంటాయని.. తాజాగా ఇచ్చే ఆయుధాల్లో కొత్తగా సామర్థ్యం పెంచినవి లేవని స్పష్టం చేసింది. అమెరికా-పాకిస్థాన్ రోజురోజుకూ చేరువవుతోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలోనే గగనతలం నుంచి గగనతలంలోని లక్ష్యాలను ఛేదించే అధునాతన ఏఐఎం-120 క్షిపణుల ఆయుధశక్తిని పెంచి పాక్‌కు అందించేలా అమెరికా రక్షణశాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసినట్లు మీడియా కథనాలు వచ్చాయి. పాక్ వాయుసేనకు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానాలను అగ్రరాజ్యం ఆధునికీకరించే అవకాశం ఉందన్న ఊహాగానాలకు ఇది తావిచ్చింది. ఈ క్రమంలోనే అమెరికా నుంచి స్పందన వచ్చింది.

# దీపావళికి బాణాసంచా కాల్చనివ్వండి

## సుప్రీంను అభ్యర్థించిన రాష్ట్రాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 10:** దిల్లీ ఎన్సీఆర్ పరిధిలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలోనే ఉన్నందున బాణసంచా విక్రయాలను నిషేధిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం గత ఏప్రిల్ 3న తీర్పునిచ్చింది. ఈ విషయంపై పలు రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీపావళి కోసం పిల్లలు ఎదురుచూస్తారని.. పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండగ చేసుకోవడానికి అనుమతించాలని న్యాయస్థానాన్ని కోరాయి. దీపావళి రోజున రాత్రి 8 నుంచి 10 వరకు రెండు గంటలపాటు పర్యావరణ హితమైన బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని ఎన్సీఆర్ రాష్ట్రాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తి జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనాన్ని కోరారు. కొన్ని షరతుల కింద రాష్ట్రాల్లో బాణసంచా వాడకాన్ని అనుమతించవచ్చని, జాతీయ పర్యావరణ ఇంజినీరింగ్ పరిశోధన సంస్థ ఆమోదించిన పర్యావరణహిత బాణసంచా మాత్రమే తయారు చేసి, విక్రయించేలా సూచించాలని తుషార్ మెహతా పేర్కొన్నారు. అత్యధిక పేలుడు స్వభావమున్న టపాసులు తయారు చేయకుండా రాష్ట్రాలు, దిల్లీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటాయని ధర్మాసనానికి తెలియజేశారు. అదే విధంగా వ్యాపారులు అనుమతి పొందిన క్రాకర్లను మాత్రమే విక్రయించాలని.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ మొదలైన ఏ ఇతర ఇ-కామర్స్ వెబ్‌సైట్లు కూడా బాణసంచాను ఆన్‌లైన్‌లో విక్రయించవద్దని సూచించారు. ఈ విషయంపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది.

# శబరిమల బంగారం మాయం ఘటన

## దృష్టి మరల్చేందుకు సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు.. కేంద్రమంత్రి సురేశ్ గోపి

**తిరువనంతపురం, అక్టోబర్ 10:** కేరళలోని శబరిమల ఆలయంలోని బంగారు విగ్రహాల ఘటన అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయని నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపి ఆరోపించారు. పాలక్కడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సురేష్ గోపి ఆరోపణలు చేశారు. శబరిమల బంగారు సమస్య నుంచి దృష్టిని మరల్చేందుకు ఇద్దరు సినీ నటులను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఆ నటుల పేర్లను ఆయన ప్రస్తావించలేదు. శబరిమల బంగారు కవచాలకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లు ముమ్మర దర్యాప్తు చేస్తున్నాయన్నారు. కేంద్రమంత్రిగా దీనిపై తాను ఇంతకుమించి వ్యాఖ్యానించలేనన్నారు. ఇలాంటి ఘటనలు సాధారణమేనన్నారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే సంఘటనలు జరిగినప్పుడు.. ప్రముఖులే లక్ష్యంగా పోలీసులు చర్యలు తీసుకోవడం మామూలే అన్నారు. ఇలాంటివి మరిన్ని చూడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి ఆ నటుల పేర్లు చెప్పనప్పటికీ.. భూటాన్ నుంచి లగ్జరీ కార్లను అక్రమంగా దిగుమతి చేసుకున్నారన్న కేసులో ఇటీవల పలువురి నటుల ఇళ్లల్లో కస్టమ్స్ అధికారులు దాడులు చేసిన సంగతి తెలిసిందే. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఆఫీసుతో పాటు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్, అమిత్ చకల్‌కల్ ఇళ్ల పైనా ఈ దాడులు జరిగాయి. దీంతో వీరిని ఉద్దేశించే సురేష్ గోపి తాజా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

# నోబెల్ శాంతి ఎంపికలో లోపాలు

## రాజకీయ వివక్ష చూపారని వైట్‌హౌజ్ విమర్శలు

**వాషింగ్టన్,అక్టోబర్ 10:** నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల నెరవేరలేదు. ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారానికి వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనాను ఎంపిక చేసినట్లు శుక్రవారం అకాడమీ ప్రకటించింది. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం స్పందించింది. ఈ పురస్కార విజేత ఎంపికలో రాజకీయ వివక్ష చూపించారని విమర్శించింది. తాజా పరిణామాలపై వైట్‌హౌస్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ స్టీవెన్ చుయెంగ్ మాట్లాడారు. 'నోబెల్ కమిటీ మరోసారి శాంతి స్థాపన కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యమిచ్చింది. ప్రపంచ శాంతి కోసం నిజమైన నిబద్ధత చూపించిన వారిని పక్కనబెట్టి రాజకీయ వివక్షను ప్రదర్శించింది. అయినప్పటికీ అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలను ఆపేందుకు తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటారు. శాంతి ఒప్పందాల తో ప్రాణాలు నిలబెడుతారు. ఆయన మానవతావాది. తన సంకల్ప శక్తితో పర్వతాలను కదిలించే ఆయనలాంటి వ్యక్తి మరొకరు ఉండరని చుయెంగ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అటు ట్రంప్‌నకు మద్దతిచ్చే 'మాగా వాయిస్' కూడా తన ఎక్స్ ఖాతాలో దీనిపై స్పందించింది. నోబెల్ శాంతి బహుమతి ఓ జోక్‌గా మారింది. తెలివి ఉన్నవారు ఎవరైనా ట్రంప్‌నకే నోబెల్ రావాల్సిందని అనుకుంటారని విమర్శలు గుప్పించింది. ఎన్నో యుద్ధాలను ఆపానని, ప్రపంచ శాంతిని కోరుకుంటున్న తనకు ఇచ్చి తీరాల్సిందేనంటూ బహిరంగ ప్రకటనలు ఇచ్చారు. తాను ఎన్ని మంచి పనులు చేసినా.. నోబెల్ మాత్రం ఇవ్వరంటూ ఓ సందర్భంలో అక్కసు కూడా వెళ్లగక్కారు. అయితే, ట్రంప్ మాటలను నోబెల్ అకాడమీ పరిగణనలోకి తీసుకోలేదు.



11-10-25 Samayam_Layout 1 10/11/2025 3:03 AM Page 5



# వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించాం

మొదటి పేజీ తరువాయి

ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీ రంగంలో లక్షలాది ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. వెస్ట్‌లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ అభివృద్ధి చెందబోతుందన్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. విశాఖను ముంబై లాగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్‌లో పంచాయతీలు రేషనలైజేషన్ చేసి రూరల్, అర్బన్ పంచాయితీలుగా చేయాలని తెలిపారు. తన 15 ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలేదని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్‌లో 4 లక్షల 70 వేల మంది ఆంధ్రాలో పని చేస్తున్నారని తెలిపారు. దీనిని 10 లక్షలకు పెంచాలని అధికారులకు చెప్పినట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, సెక్రటరీలకు చెప్పినప్పటికీ శాఖను నడిపించాల్సిన బాధ్యత మంత్రులదే అని తెలిపారు. శాఖలో పని చేయకపోతే వారిని పిలిచి మందలించాల్సింది మంత్రులే అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాల్సింది మంత్రులే కానీ అధికారులు కాదనే విషయం గుర్తు పెట్టుకోవాలని సీఎం చెప్పారు.అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ మనకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదంతా విజినరీ సిఎం చంద్రబాబు వల్లనే సాధ్యం అయ్యిందన్నారు.

## రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

**విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు**
**ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టు**
**పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణం**
**గేమ్ చేంజర్‌లా టూరిజం పాలసీ**
**కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారధి**

**అమరావతి :** మొత్తం రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు, ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టుకు, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది. శ్రీశైలం ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు, సబ్సిడీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇలా కేబినెట్ కీలక నిర్ణయాలకు అమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంపై ఆయన మాట్లాడారు. క్యాబినెట్ రాష్ట్ర ఆర్థిక పురోగతికి, ఏఐ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్ఐపీబీ మీటింగ్‌లో చర్చించిన నిర్ణయాలకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన 15 నెలల కాలంలో రాష్ట్ర అభివృద్దికి, ప్రజల శ్రేయస్సుకు అనేక పాలసీలు ఇచ్చామని కొలుసు పార్థసారథి తెలిపారు. వివిధ పాలసీలకు అనుగుణంగా ప్రోత్సాహకాలు ఇచ్చి రూ.1.17లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సుమారు 70 వేల ఉద్యోగాలు వచ్చేలా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే టాటా పవర్ రెన్యూవబుల్ లిమిటెడ్ ప్లాంటు, చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తోటపల్లి బ్యారేజి నుంచి 24 ఎంసీఎం నీటి ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. దీనితో పాటు ఎవాపరేషన్ లాసెస్‌కు కూడా నీటిని కేటాయించినట్లు తెలిపారు. రిలయన్స్ కన్సూమర్ ప్రాడెక్ట్‌ల కింద కర్నూలు జిల్లాలో రూ.758 కోట్లతో ప్యాక్టరీ నెలకొల్పడానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 500 మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. టూరిజం పాలసీ ఒక గేమ్ ఛేంజర్ అందుకే దానిపై కేబినెట్ ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పుకొచ్చారు. దానికోసం ప్రత్యేకమైన ల్యాండ్ పార్సిల్స్ ఏర్పాటు చేయలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

# వరల్డ్ క్లాస్ క్రికెట్‌కు విశాఖ సంసిద్ధం



**అమరావతి :** ప్రతిష్ఠాత్మక ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025కు ఆతిథ్యం ఇచ్చే నగరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని సుందర నగరం విశాఖపట్నం కూడా ఉందన్న సంగతి తెలిసిందే. నిన్ననే విశాఖలో భారత్, దక్షిణాఫ్రికా మ్యాచ్ జరిగింది. దీనిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరులు, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రానికే గర్వకారణమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ స్పందిస్తూ, "ఐసీసీ మహిళల ప్రపంచకప్ మన అందమైన నగరానికి రావడం చాలా సంతోషంగా ఉంది. విశాఖలోని ఏసీఏ–వీడీసీఏ స్టేడియం వేదికగా ఈ మెగా టోర్నీ మ్యాచ్‌లు జరగనున్నాయి. మన నగరం యొక్క ఉత్సాహభరితమైన క్రికెట్ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయడానికి ఇది ఒక గొప్ప అవకాశం" అని తెలిపారు. వైజాగ్ నగర అందాలతో పాటు, ఇక్కడి స్టేడియంలోని పిచ్ పరిస్థితులు అద్భుతంగా ఉంటాయని గతంలో పలువురు క్రికెట్ దిగ్గజాలు ప్రశంసించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "మనం అందరం కలిసి స్టేడియాలను నింపేద్దాం. ప్రతి బౌండరీకి మద్దతు తెలుపుతూ, ఆంధ్రా క్రికెట్ గర్జనను ప్రపంచానికి వినిపిద్దాం. ప్రపంచ స్థాయి క్రికెట్ అనుభూతిని అందించి, ఈ టోర్నీ ద్వారా ఆటగాళ్లకు, ప్రేక్షకులకు మరపురాని జ్ఞాపకాలు మిగిల్చేందుకు కృషి చేద్దాం" అని పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడా ఈవెంట్‌కు విశాఖ ఆతిథ్యం ఇవ్వడం ద్వారా నగరం యొక్క కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు తన ట్వీట్ తో పాటు ఓ ఆసక్తికర వీడియో కూడా పంచుకున్నారు.

# సీఐపై మాజీ మంత్రి పేర్ని నాని ఫైర్

మొదటి పేజీ తరువాయి

నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్నను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అయితే, మాట్లాడదాం రమ్మని పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన తర్వాత, ఎలాంటి సమాచారం లేకుండా అదుపులోకి తీసుకున్నారంటూ పేర్ని నాని తీవ్రంగా మండిపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఆయన పోలీస్ స్టేషన్‌కు చేరుకుని, సుబ్బన్న అరెస్టుకు గల కారణాలపై సీఐని నిలదీశారు. మెడికల్ కాలేజీ వద్ద జరిగిన ఓ ధర్నా కేసుకు సంబంధించి ఈ అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది. ఇదే కేసులో పలువురు వైసీపీ కార్యకర్తలను రోజూ పోలీస్ స్టేషన్‌కు పిలిపిస్తూ మానసికంగా వేధిస్తున్నారని పేర్ని నాని ఆరోపించారు. ఒక పద్ధతి ప్రకారం తమ పార్టీ శ్రేణులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని ఆయన పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కార్యకర్తల అరెస్టులు, వేధింపులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించినట్లు సమాచారం.

# అక్రమాలు బయట పడతాయనే భయం

మొదటి పేజీ తరువాయి



చేశారు. జగన్ తీరుపై విమర్శలు గుప్పించారు. అనకాపల్లిలో ఎంపీ రమేశ్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కుర్చీలో ఉన్నప్పుడు జగన్ అసెంబ్లీకి వెళ్తే.. తాను సెల్యూట్ కొడతానని స్పష్టం చేశారు. ఇటీవల పులివెందులలో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు చూస్తే జగన్‌కి ప్రజా మద్దతు ఎలా ఉందో తెలుస్తోందని విమర్శించారు. గతంలో తమిళనాడులో ఒక్కరే గెలిచిన కరుణానిధి కూడా అసెంబ్లీకి వెళ్లారని గుర్తుచేశారు. గురువారం జగన్‌కి వచ్చిన జనం.. ఒక ఎమ్మెల్యే రోడ్ షో చేసిన కూడా వస్తారని ఎద్దేవా చేశారు. పీపీపీ విధానంలో ఏపీలోని 17 కాలేజీలను నిర్మిస్తే, తన అవినీతి బయటపడుతోందని జగన్ భయపడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉండి జగన్ రాష్ట్రాన్ని ఎంత సర్వనాశనం చేశారో.. ప్రతిపక్షంలో ఉండి కూడా అలాగే వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల పీపీపీ విధానంపై జగన్‌కి కనీస అవగాహన లేదని ఎంపీ రమేశ్ ఆక్షేపించారు. దేశంలో గుజరాత్, యూపీ రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించి జగన్ మాట్లాడాలని హితవు పలికారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుంటే.. జగన్ అండ్ కో అడ్డుకోవాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏపీకి పరిశ్రమలు రాకుండా పారిశ్రామికవేత్తలకు మెయిల్ పంపించి జగన్ అండ్ కో బెదిరిస్తున్నారని ఆరోపించారు. జగన్ ఎన్ని నాటకాలు ఆడినా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యదీక్షతతో ఏపీని అభివృద్ధి చేసి తీరుతామని ఉద్ఘాటించారు. జగన్‌కి ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని.. దేనికైనా సమాధానం చెప్పడానికి కూటమి పార్టీల నాయకులు సిద్ధంగా ఉన్నారని, చర్చకు రావాలని ఎంపీ రమేశ్ సవాల్ విసిరారు. ఒక్కసారైనా అసెంబ్లీకి వెళ్తే జగన్‌కు సెల్యూట్ చేస్తా అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం చూడలేక వైఎస్ జగన్ భయంకర వాతావరణ సృష్టిస్తున్నారని మండిపడ్డారు.. పులివెందులలో జడ్పీటీసీ ఎన్నికల్లో డిపాజిట్లు పోయినా ఇంకా జగన్ మారలేదన్నారు.. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. గుజరాత్‌లో విజయవంతంగా నడుస్తున్న పిపిపివిధానాన్ని కూటమి ప్రభుత్వం ఇక్కడ అమలు చేస్తుందన్నారు.. 50 సంవత్సరాల రాజకీయ జీవితం ఉన్న అయ్యన్నపాత్రుడు గురించి జగన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.. స్పీకర్ అయ్యన్నపాత్రుని ఎదుర్కొనే ధైర్యం ఉంటే జగన్ ఒకసారైనా అసెంబ్లీకి వెళ్లాలని సూచించారు.. నీ కోసం ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కోరతానని తెలిపారు. వైఎస్ జగన్ అసెంబ్లీకి వెళ్తే తన ప్రభుత్వంలో చేసిన అక్రమాలు బయటపడతాయన్న భయం ఉందని దుయ్యబట్టారు.. అసెంబ్లీని ఫేస్ చేయలేని ప్రతిపక్ష నాయకుడు జగన్ అని సెటైర్లు వేశారు..

# లిక్కర్ స్కామ్ కేసులో ఊరట

మొదటి పేజీ తరువాయి

మోహిత్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసింది సుప్రీంకోర్టు. మోహిత్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ పై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో ఏపీ సర్కార్ కు నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. లిక్కర్ స్కాం కేసులో మోహిత్ రెడ్డిని ఎ39 గా ఉండగా.. ఎ38గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రస్తుతం విజయవాడ జైల్లో జ్యూడిష రిమాండ్ లో ఉన్నారు.2025 జూన్ 18న చెవిరెడ్డిని అరెస్ట్ చేశారు పోలీసులు. లిక్కర్ స్కాం ద్వారా వచ్చిన డబ్బులు మోహిత్ రెడ్డి ప్రభుత్వ వాహనాల ద్వారా తరలించారని సిట్ ఆరోపిస్తోంది. ఇదిలా ఉండగా.. లిక్కర్ స్కాంలో బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు మోహిత్ రెడ్డి. హైకోర్టులో మోహిత్ రెడ్డికి దక్కకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మోహిత్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై ఇవాళ విచారణ జరిపిన సుప్రీంకోర్టు మోహిత్ రెడ్డి వాదనలతో ఏకీభవించి ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

# నౌకాశ్రయాలు, విమానాశ్రయాలతో.. సర్వతోముఖాభివృద్ధి

**ఇథనాల్ ప్లాంట్లతో పర్యావరణానికి మేలు**
**పశు పోషణతో పాడి రైతులకు ఆర్థికాభివృద్ధి**
**విశ్వసముద్ర గ్రూపునకు చెందిన వివిధ ప్రాజెక్టులు ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**వెంకటాచలం:** నౌకాశ్రయాలు, విమానాశ్రయాలతో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మండల పరిధిలోని ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూపునకు చెందిన వివిధ ప్రాజెక్టులను శుక్రవారం సీఎం ప్రారంభించారు. ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించి.. పరిశీలించారు. నంద గోకులం లైఫ్ స్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు.. కీలక పరిశ్రమలు వచ్చాయి. కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివృద్ధికి కీలకంగా మారతాయి. దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ , క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతున్నాయి. రాష్ట్ర ప్రగతిలో.. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. ఇదే సమయంలో జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం లేదు. సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. 150 టీఎంసీల నీళ్లు ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయి. భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉంచుతాం" అని ముఖ్యమంత్రి చెప్పారు. "ఏ ప్రాజెక్టులు చేపట్టినా... రాష్ట్రానికి ఆర్థికంగా ఉపయోగపడడంతోపాటు... పర్యావరణ హితంగా ఉండాలి. ఈ దిశగానే విశ్వసముద్ర మూడు ప్రాజెక్టులు చేపట్టింది. 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తోంది. దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు చేస్తోంది. దీని వల్ల రైతులకు మేలు జరుగుతోంది. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ విశ్వసముద్ర యాజమాన్యం



దేశ ప్రగతికి తోడ్పడుతోంది. అలాగే పశు సంపదను కాపాడేందుకు కొత్త ప్రయోగం చేయటం అభినందనీయం. వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన గోవులను సంరక్షిస్తున్నారు. ఒంగోలు జాతి పశువులను సంరంక్షిచడంపై ప్రత్యేకంగా గోశాల ఏర్పాటు చేయడమే కాకుండా.. శాస్త్రీయ పద్ధతుల్లో పునరుత్పత్తికి చింతా శశిధర్ ఫౌండేషన్ పని చేస్తోంది. పవర్ ఆఫ్ బుల్ అనే విధానంలో విద్యుత్పత్తి చేపట్టడం వినూత్న ప్రక్రియ. ఈ విధానం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 5 కిలోవాట్లను ఇన్ హౌస్ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇక నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే విధానంలో భాగమే పీ4. డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు చేయూత ఇవ్వడమనేది పీ4 విధానంలో ముఖ్యమైన అంశం" అని ముఖ్యమంత్రి వివరించారు. "విశాఖకు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. రూ.88 వేల కోట్లతో ఓ దేశచరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారు. 2047కి భారత్ నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుంది" అని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హజరయ్యారు.

# రాష్ట్ర ఆయుష్ శాఖకు కేంద్రం రూ. 166 కోట్లు విడుదల

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ఆయుష్ శాఖ అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్రం రూ. 166 కోట్లు మంజూరు చేసిందన్నారు. ధర్మవరం, కాకినాడలో కొత్తగా ఆయుర్వేద కళాశాలలు మంజూరు చేశామన్నారు. గత ప్రభుత్వం ఆయుష్ శాఖను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. కేంద్రానికి పంపించాల్సిన నివేదికలను పంపక పోవడం వల్ల మూడు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ఆయుష్ శాఖకు కేటాయింపు జరగలేదన్నారు. ఎంతో ప్రాచీనమైన మన భారతీయ ఆయుష్, యునాని తదితర వైద్య విధానాలను సంరక్షించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భావితరాలకు దీని విశిష్టతను తెలియపరిచే విధంగా కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా దీనికి సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు.. ఆయుష్ ప్రాధాన్యతను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గుర్తించి దీనికి ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఆయుష్ లో భాగమైన యోగా, ప్రాణాయామం వంటి వాటికి ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించారన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఆయుష్ శాఖకు చెందిన ఐదు ఆస్పత్రులను, మూడు కాలేజీలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఆయుష్ వ్యవస్థని మరింత పటిష్టపరిచే విధంగా బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మొత్తం కలిపి 500 పోస్టుల నియామకాలు చేపట్టబోతున్నామన్నారు. విజయవాడ ఆయుర్వేద కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం 3 కోట్ల రూపాయల నిధులు



మంజూరు చేసిందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆయుర్వేద కళాశాలలు విశాఖపట్నం, కాకినాడలలో మంజూరు చేయడం జరిగిందన్నారు.. గత ప్రభుత్వం పూర్తిగా ఆయుష్ శాఖను నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే మొదటి ఏడాది రూ. 83 కోట్లు, రెండో ఏడాది 166 కోట్లు మంజూరు చేశారన్నారు. గతంలో 2018లో సెంట్రల్ రీసెర్చ్ ఇన్సిట్యూషన్ ఫర్ యోగా అండ్ నేచురోపతికి భూమిని కేటాయించగా, గత ప్రభుత్వం ఆ స్థలాన్ని వేరే కార్యకలాపాలకు ఇచ్చారని, అది కూడా నెరవేరలేదన్నారు. అంత ప్రతిష్టాత్మకమైన సంస్థను గత ప్రభుత్వం రాష్ట్రానికి రానివ్వకుండా చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి ప్రాంతమైన ప్రత్తిపాడులో ఆ సంస్థకు భూమిని కేటాయించి, రాబోయే 2 సంవత్సర కాలంలో నిర్మాణం పూర్తి చేసి అందుబాటులో తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీనివల్ల ఆయుష్ లో అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి వచ్చి అధునాతనమైన పరిశోధనలు చేయడానికి విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఆయుష్ శాఖ డైరెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పీజీ విద్యార్థుల స్టైఫండ్ ను పెంచి రికార్డు సృష్టించారన్నారు. గతంతో పోల్చుకుంటే ఆయుష్ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. వైద్య విద్యార్థులు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాన్ని అందిపుచ్చుకుని ముందడుగు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ వీసీ డాక్టర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి, ఆయుష్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ పి. సాయి సుధాకర్, డాక్టర్ నోరి రామ శాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ కె. నిర్మలా జ్యోతి బాయ్, ఆయుర్వేద కళాశాల కు చెందిన పీజీ, హౌస్ సర్జన్స్ పాల్గొన్నారు.

11-10-25 Samayam_Layout 1 10/11/2025 3:03 AM Page 6



# కులవివక్ష కాటుకు బలైన ఐపిఎస్

- సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ
- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్



**ఖమ్మం అక్టోబర్ 10 : ( సమయం న్యూస్ ) :** హర్యానాలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఐపీఎస్ ఆఫీసర్ పోరన్ కుమార్ కుల వివక్ష అవమానాన్ని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని, ఇదీ ముమ్మాటికీ అగ్ర కుల ఆధిపత్య హత్యేనని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఒక ఐపీఎస్ ఆఫీసర్ స్థాయిలో ఉన్న దళితుడికే ఇంత అవమానం జరిగితే సామాన్య దళితుడు పరిస్థితి ఏంటి, దళితులకు సామాన్యులకు జరుగుతున్న అన్యాయానికి ఇది నిదర్శనం. అని పేర్కొన్నారు. దేశంలో నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతం పేరుతో సమాజాన్ని విషతుల్యం చేస్తున్నాయని దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఐపీఎస్ మృతి పట్ల సిట్టింగ్ న్యాయమూర్తి చేత తక్షణమే విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# 15 తేదీ వరకు టీచింగ్ పోస్టులకు దరఖాస్తు

- మైనార్టీ సంక్షేమ అధికారి ముజాహిద్

**ఖమ్మం, అక్టోబర్ 10 : ( సమయం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు ఆసక్తి గల వారు అక్టోబర్ 15 లోపు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎం.డి. ముజాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సత్తుపల్లి బాయ్స్ లో జనరల్ టిజిటి ఇంగ్లీష్, నేలకొండపల్లి బాయ్స్ లో జనరల్ జెఎల్ మ్యాథ్స్, స్త్రీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేలాఖమ్మం బాలికల జూనియర్ కళాశాల లో మ్యాథ్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ పోస్ట్ లు, వైరా గర్ల్స్ లో పిజిటి ఇంగ్లీష్, ఖమ్మం గర్ల్స్ లో ఫిజికల్ డైరెక్టర్ పోస్ట్ఖాళీగా ఉందని అన్నారు.జె.ఎల్, పిజిటి పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో పీజీ 50 శాతం మార్కులతో పాటు బీ.ఇడీలో 50 శాతం మార్కులు, టి.జి.టి. పోస్టులకు సంబంధిత సబ్జెక్టు గ్రాడ్యుయేషన్, బీ.ఇడి లో50 శాతం మార్కులతో టెట్ తప్పనిసరి అని, బోధన అనుభవం 3 సంవత్సరాలు ఉండాలని, అభ్యర్థులు ఖమ్మం జిల్లాకు చెందిన వారై ఉండాలని అన్నారు.అభ్యర్థుల తమ పూర్తి బయోడేటా విద్యార్హతల సర్టిఫికెట్ ఫోటో కాపీలు, ఇతర పత్రాలతో సంబంధిత మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల లో అక్టోబర్ 13 నుంచి అక్టోబర్ 15 సాయంత్రం 4.00 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని,షాట్ లిస్ట్ అయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయనితెలిపారు.నియామకాలు పూర్తిగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన తాత్కాలికంగా ఉంటాయని,అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు .






**వరంగల్ అక్టోబర్ 10. (సమయం న్యూస్) :** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన బాల్య రాజు ( పోస్ట్ మాన్ ) గారి తండ్రి బాల్య వెంకటయ్య నిన్న మధ్యాహ్నం గుండెపోటుతో మరణించగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొని... అదే గ్రామానికి చెందిన రైతు మద్దెల శ్రీనివాస్ గారు నిన్న ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఈ విషయం తెలుసుకొని నేడు వారి నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేసి మనోధైర్యం నింపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గారితో మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్,మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ కల్లెడ సర్పంచ్ సంపెల్లి పరమేశ్వరరావు, మాజీ సర్పంచులు బొట్ల కిష్టయ్య' బానోత్ వెంకన్న, ఇస్లావత్ దేవీలాల్,చిన్నపాక శ్రీకాంత్, దాసరి సరయ్య, నక్కరాములు, తక్కలపెల్లి ఉపేందర్ రావు, అదొండా సంపత్, అదొండా చేరాలు,చిరుత విజయ్, పిట్టల రాజు, దొమ్మటి రాజు,పసుల శ్రీనివాస్,దాసరి రాజు,బానోత్ మోహన్,నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు చిన్నపెల్లి అజయ్ మండల గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**వరంగల్ అక్టోబర్ 10. (సమయం న్యూస్) :** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజ్యలక్ష్మి - ప్రకాష్ రావు పుత్రుడు ప్రవీణ్ రావు (వెడ్స్) శిరీషాలి కళ్యాణ మహోత్సవం అభిరామ్ గార్డెన్స్ హంటర్ రోడ్ వరంగల్ లో నిర్వహించగా ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు . ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గారితో సొసైటీ చైర్మన్ యం. మనోజ్ గౌడ్,పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు % మాజీ వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, కిషన్ రావు, జిల్లా, మండల నాయకులు తదితరులు ఉన్నారు...

# బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధత సాధించడంలో కాంగ్రెస్ వైఫల్యం

- మాజీ ఎంపీ నామ




**ఖమ్మం , అక్టోబర్ 10 :( సమయం న్యూస్ )** :బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యమైందని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో.9పై హైకోర్టు స్టే ఇవ్వడం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయమై నామ స్పందిస్తూ బీసీల హక్కులు, అవకాశాలను రక్షించాల్సిన బాధ్యత ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందని విమర్శించారు. రాష్ట్రం లో బీజేపీ, కాంగ్రెస్ నుండి పదహారు మంది ఎంపీలు వుండి కూడా బీసీ రేజర్వేషన్ల విషయమై ఏనాడు కూడా పార్లమెంట్ ను స్థంబింపజేయలేదని, కనీసం వారి హక్కుల కోసం పోరాటం చేయలేదన్నారు. రెండు పార్టీలు కూడా బీసీలను మోసం చేశాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీల ద్వంద వైఖరి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా పార్లమెంటులో చట్టం ద్వారా బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని సక్రమంగా సిద్ధం చేయకపోవడం, చట్టపరమైన ప్రక్రియలు పాటించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. కోర్టు తీర్పు తర్వాత బీసీల హక్కులు, ప్రయోజనాలను కాపాడే దిశగా సక్రమమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో బీసీలకు గౌరవం, హక్కులు రెండూ సమానంగా లభించాయి. హక్కులు, గౌరవం రక్షించడంలో బిఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందన్నారు.

# ఈవీఎం గోడౌన్ తనిఖీ



**భద్రాది కొత్త గూడెం 10 : ( సమయం న్యూస్ ) :** స్తానిక ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సారు..మా పాపను ఆదుకోండి ఓ తల్లితండ్రుల ఆవేదన... కిడ్నీ ఇబ్బంది




**శేరిలింగంపల్లిఅక్టోబర్ 10 సమయం న్యూస్. :** నా పేరు పుష్ప లత మా కుమార్తెకు కిడ్నీ ఇబ్బంది గత రెండేళ్లుగా వైద్యం కోసం మాశక్తిని మించి ఖర్చు చేశాము. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏవంత రెడ్డి స్పందించి పాపను ఆదుకొని కిడ్నీకి సరిపడు. నిధులు మంజూరు చేయాలని బాధితురాలు తల్లిదండ్రులు కోరుతున్నారు,ఇప్పటికీ అప్పులు తెచ్చి చికిత్స చేయిస్తున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,అయిన వాళ్ళు, స్నేహితుల సహాయంతో వైద్యం చేయిస్తూనే ఉన్నాం.. ఇప్పుడు బాగా సీరియస్ అయ్యింది. దయగల మనసున్న వారు సహాయం చేస్తారని ఆశిస్తున్నాము. దయచేసి మా పాప ప్రాణాలను కాపాడాలని తల్లిదండ్రులు తెలంగాణ ప్రజలను కోరుతున్నారు, మీ వంతు సహాయం కోసం ఈనంబర్ ని సంప్రదించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు ... ఫోన్ పే, కానీ గూగుల్ పే కానీ ఇదే నంబర్ కు ఉన్నాయని... :9494242655.

# కృష్ణా వేణి టాలెంట్ స్కూల్ లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

- బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం
- పరిగి సబ్ డివిజన్ “షీ” టీమ్ ఇంచార్జ్ నర్సింహులు






**పరిగి మున్సిపాలిటీ( మం) అక్టోబర్ 10 (సమయం న్యూస్) :** ఆన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పై అప్రమత్తంగా వుండాలని పరిగి సబ్ డివిజన్ “షీ” టీమ్ ఇంచార్జ్ నర్సింహులు అన్నారు.వికారాబాద్ జిల్లా పరిగి పట్టణము లోని కృష్ణా వేణి టాలెంట్ స్కూల్ లో శుక్రవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ “షీ” టీమ్ ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో పరిగి ఎస్సై బి కృష్ణామోహన్ అలాగే కళా బృందం ఇంచార్జ్ అశోక్ సమక్షంలో విద్యార్థులకు “షీ” టీమ్ పనితీరు, ఆన్ లైన్ మోసాలు, 1930, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా “షీ” టీమ్ ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కాని బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100డైయల్ “షీ” టీమ్ నం-181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే. శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థినిలు తోపాటు “షీ” టీమ్ సభ్యులు శోబ తదితరులు పాల్గొన్నారు.

# గుంపు మేస్త్రి సీఎం రేవంత్ రెడ్డి

- అమలు కాని హామీలతో ప్రజలకు మోసం
- 42 శాతం రిజర్వేషన్లు బీసీలవి కావు
- ఇవ్వి ముస్లిం రిజర్వేషన్లు
- బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు




**ఖమ్మం , అక్టోబర్ 10 : ( సమయం న్యూస్ ) :** ఒక గుంపు మేస్త్రి వలె సీఎం రేవంత్ రెడ్డి నియంతృత్వంతో వ్యవహరిస్తున్నారని , అమలు కానీ హామీలతో తెలంగాణ యావత్తు ప్రజానీకానికి మోసం చేస్తున్నాడని , ఎలాంటి రాజ్యాంగ చట్టబద్ధత లేకుండా ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు చెందిన వి కావని , ఇవి ముస్లిం రిజర్వేషన్లని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వర రావు తీవ్రంగా ఆరోపణ చేశారు. శుక్రవారం బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని చిత్తశుద్ధి సీఎం రేవంత్ రెడ్డికి లేదని , కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని యోచన లేదని , అందుకే పార్టీలతో ,బీసీ సంఘాలతో సంప్రదించకుండా ఏకపక్షంగా , హడావుడిగా రిజర్వేషన్లు ప్రకటించి , తిరిగి కోర్టులో వాళ్లే కేసు వేసి , రిజర్వేషన్లను అమలు చేయకుండా మోసానికి పాల్పడ్డారని విమర్శించారు. ఇలాంటి చర్యలతో రాజకీయ పుట్టగతులు పోగొట్టుకుంటారని , మతపరమైన రిజర్వేషన్లకు తాము వ్యతిరేకమని పేర్కొన్నారు. ఇది సీఎం రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి వంటి చర్యగా అభివర్ణిస్తూ నిజంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలనుకుంటే కేంద్ర ప్రభుత్వంతో , పార్టీలతో , బీసీ సంఘాలతో చర్చించి , రాజ్యాంగ, చట్టబద్ధ ఏర్పాట్లు చేసే వారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి చర్యలు శూన్యమని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలవుతున్న అభివృద్ధికర పనుల వద్ద ఫోటోలు దిగుతూ , కమిషన్లు తీసుకుంటూ తామే అభివృద్ధి ప్రదాతలుగా ఫోటోలు దిగుతూ ప్రచారం చేసుకోవడం హాస్యస్పదమన్నారు. ఖమ్మం జిల్లా ప్రజానికం పెట్టిన భిక్షతో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనా ఈ ముగ్గురు మంత్రులు ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు , నల్లగట్టు ప్రవీణ్ కుమార్ , కందుల శ్రీకృష్ణ , బోయినపల్లి సురేష్ , వీరవెల్లి రాజేష్ గుప్తా , నెల్లూరి బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు బీసీల హక్కు

- రాజకీయ పార్టీల ద్వంద్వ వైఖరి
- జనాభా ప్రాతిపదికన బీసీలకు అవకాశాలు రాకపోవడం బాధాకరం
- బీసీలు రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకి అతీతంగా నిరసనకు పిలుపు
- వికారాబాద్ జిల్లా- టీజీఏసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్



**పరిగి మున్సిపాలిటీ (మం) అక్టోబర్ 10(సమయం న్యూస్)**

బీసీ రిజర్వేషన్ల సాధనలో భాగంగా, పాలకులు, పార్టీల ధ్వంధ్వ నీతికి వ్యతిరేకంగా పరిగిలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర వికారాబాద్ జిల్లా టీజీఏసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఆద్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు బీసీల హక్కని బీసీ రిజర్వేషన్ల కల్పనల్లో ప్రభుత్వం అలాగే రాజకీయ పార్టీలు వ్యవహరిస్తున్న ద్వంద్వ వైఖరి కి నిరసనగా బీసీలు రాష్ట్రవ్యాప్తంగా పార్టీలకి అతీతంగా నిరసన కార్యక్రమాలను నిర్వహిద్దాం అని పిలుపునిచ్చారు. అదే విధంగా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం దగ్గర లేక గ్రామ కూడళ్ళలో నల్ల బ్యాడ్జీలతో లేక ఇతర శాంతియుత మార్గాల ద్వారా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. భారత స్వాతంత్రం వచ్చి రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఏడు దశాబ్దాలు పూర్తయినా బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు రాకపోవడం బాధాకరమని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా అన్ని రంగాలలో ప్రజాస్వామిక పోరాటాల ద్వారా బీసీల వాటాను సాధించుకుందా మని తెలిపారు. బీసీలు ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యక్రమంలో పాల్గొనాలని ముకుంద నాగేశ్వర్ కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ బంజారా హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు అంగోత్ వీరేందర్ నాయక్, వివిధ సంఘాల నాయకులు గోవింద్ నాయక్, తెలంగాణ ఉ ద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎరాన్ పల్లి శ్రీనివాస్, శ్రీశైలం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పవర్ బోర్ వెల్ సమస్య పరిష్కారం

- కాంగ్రెస్ నాయకుల చొరవతో ప్రజల్లో సంతోషం



**నేరెడ్మేట్, అక్టోబర్ 10 :** నేరెడ్మేట్ డివిజన్ జేజే నగర్ వడ్డెర భస్తిలోని పవర్ బోర్ వెల్ 25 రోజుల క్రితం పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ఈ విషయాన్ని డివిజన్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి కొత్త పవర్ మోటర్ వేయాలని ఆదేశించారు. అధికారుల చురుకైన చర్యతో నిన్న కొత్త పవర్ మోటర్ అమర్చడం జరిగింది. దీంతో నీటి సమస్యకు పరిష్కారం లభించడంతో భాస్తి వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ మైనంపల్లికి, డివిజన్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పునరుద్ధరించిన పవర్ బోర్‌ను ఈరోజు డివిజన్ కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్. ఆర్. ప్రసాద్, ఇందిరా చంద్ర శేఖర్, కుట్టి శ్రీనివాస్ యాదవ్, రాఘవన్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాది, జెనరల్ సెక్రటరీ ప్రవీణ్, జాన్సన్ రాజు, చెన్నారెడ్డి, మహేష్ గుప్తా, మహిళా ప్రెసిడెంట్ ప్రభ, జెనరల్ సెక్రటరీ సుధా నాయుడు, మల్లిక, విజయలక్ష్మి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబరు 1 భూ బాధిత రైతులకు కనీస న్యాయం చేయండి

- హైకోర్టు నుంచి స్టేటస్ తీసుకువచ్చిన ఆగని అక్రమ మట్టి దందా
- యదేచ్ఛగా పరిశ్రమలకు, ప్రైవేటు వ్యక్తులకు మట్టి రవాణా, కోట్ల రూపాయల ఆర్జన
- పట్టించుకోని రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది
- స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన రైతులు



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 10(సమయం న్యూస్) :** జిన్నారం మండలంలోని సర్వే నంబర్ 1 రైతులకు న్యాయం చేయాలని స్థానిక తహసిల్దార్ దేవదాస్ కు శుక్రవారం రైతులతో కలిసి స్థానిక నాయకులు వినతి పత్రాన్ని సర్వే నంబరు 1లో విస్తీర్ణం 420 ఎకరాల అసైన్‌మెంట్ భూమిలో గత 20 రోజులుగా అక్రమ మట్టి రవాణా జరుగుతోందని రైతులు ఆరోపించారు. రైతుల అనుమతి లేకుండా తప్పుడు పత్రాలతో కొంతమంది అధికారులు, మధ్యవర్తులు కలిసి పరిశ్రమలకు మట్టి రవాణా చేస్తున్నారని తెలిపారు. ఈ భూమిపై రైతులు ఇప్పటికే రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ నం. 43457/2022 పొందినప్పటికీ, ఆదేశాలను పట్టించుకోకుండా అక్రమ చర్యలు కొనసాగుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు సప్లిమెంటరీ సేతు లేదని కొంత మంది అధికారులు ఐదు గ్రామాల పరిధిలో పరిశ్రమలకు మట్టి తరలింపునకు అనుమతిస్తున్నారని రైతులు తెలిపారు. కోట్ల రూపాయల విలువైన మట్టి దందా జరుగుతున్నా సంబంధిత అధికారులు మౌనం వహిస్తున్నారని వారు విమర్శించారు. దాదాపు ఐదు సంవత్సరాలుగా ఈ భూమిపై అన్యాయాలు జరుగుతున్నప్పటికీ, ఫిర్యాదులకు స్పందన లేకపోవడంతో రైతులు జిన్నారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించి, నష్టపరిహారం అందేవరకు ఎలాంటి మట్టి రవాణా చేయకూడదని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పుట్టి భాస్కర్, నరసింహారెడ్డి, ఎనగండ్ల నరేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పి భాస్కర్, విష్ణుమూర్తి, సర్వే నంబర్ 1 భూబాధిత రైతులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కల పల్స్ పోలియోతో చిన్నారులకు నిండు నూరేళ్లు రక్ష

- జిన్నారంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.
- జిన్నారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి



**జిన్నారం, అక్టోబర్ 10 (సమయం న్యూస్):** జిన్నారంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పిలుపునిచ్చారు. 5 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించే లక్ష్యంతో జిన్నారం మున్సిపల్ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం ఈ నెల 12వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డ్ కార్యాలయాలు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు తదితర కేంద్రాలలో పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకువచ్చి రెండు పోలియో చుక్కలు వేయించాలి. ఇది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. "రెండు చుక్కలతో చిన్నారి బంగారు భవిష్యత్తుకు నిండు నూరేళ్ల రక్ష" అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. జిన్నారం పట్టణ ప్రజలు సమగ్రంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

# జిల్లా విద్యార్థుల్లో సాంకేతిక స్ఫూర్తికి రోబోటిక్స్ శిక్షణ బీజం వేసిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ అక్టోబర్,10(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా విద్యార్థుల్లో సాంకేతిక స్ఫూర్తికి రోబోటిక్స్ శిక్షణ బీజం వేసిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలను అందించేందుకు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (ఆర్.ఐ. ఎ)" కార్యక్రమం వికారాబాద్ జిల్లాలో విజయవంతంగా అమలైందని అన్నారు. శుక్రవారము వికారాబాద్ జిల్లాలోని సంగం లక్ష్మి బాయి , (బాలికలు) ఉన్నత పాఠశాల ను సందర్శించారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారి ప్రదర్శనలను వీక్షించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారిలో సాంకేతికత పట్ల ఆసక్తిని పెంపొందించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి కలెక్టర్ విద్యార్థులను ప్రశంసించారు. శిక్షణ ప్రగతిని సమీక్షించి వారిని మరిన్ని ఆవిష్కరణల దిశగా ముందుకు సాగమని ప్రోత్సహించారు. జిల్లా లో 5 పాఠశాలల్లో రోబోటిక్స్ వర్క్‌షాప్‌లు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మొత్తం 568 మంది విద్యార్థులు (వీరిలో 453 మంది బాలికలు, 115 మంది బాలురు) ఉత్సాహంగా పాల్గొన్నారు.

శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించబడగా, ప్రతి పాఠశాలకు రోబోటిక్స్ కిట్లు అందించబడతాయని, భవిష్యత్తులో ఈ కిట్లు వారి ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంచి, నూతన ప్రాజెక్టులు రూపొందించేందుకు తోడ్పడతాయన్నారు.

**శిక్షణ పొందిన పాఠశాలలు:** జెడ్.పి. హెచ్.ఎస్ బాయ్స్,వికారాబాద్ -98జెడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్, వికారాబాద్-122జెడ్. పి.హెచ్.ఎస్ కొత్తగాడి-97కేజిబివి,వికారాబాద్ -121సంగం లక్ష్మీ భాయి టి జి ఆర్ ఎస్(గర్ల్స్) ఎన్నేపల్లి-130ఈ కార్యక్రమము లో సోహం అకాడమీ వ్యవస్థాపకులు కొమరగిరి సహదేవ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జేశ్వంత్ పాఠశాల ప్రిన్సిపల్ ,మేనేజ్‌మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్త పోలీసింగ్ విధానం.

- డీజీపీ శివధర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..



**శేరిలింగంపల్లి అక్టోబర్ 10 సమయం న్యూస్. :** రాష్ట్రంలో కొత్త పోలీసింగ్ విధా నానికి రూపకల్పన చేస్తున్నామని తెలం గాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానిం చారు. తెలంగాణలో న్యూ పోలీసింగ్ విధానం తీసుకువస్తామని ఇదీ తన లైన్ అని పేర్కొన్నారు. ఫెయిర్, ఫర్మ్, ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ చేపడతామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేకంగా శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పోలీసులందరికీ దిశా నిర్దేశం చేశారు. నిష్పక్షపాత పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని ఆదేశించారు. నిర్భయంగా విధులు నిర్వహించడమే పోలీసుల లక్ష్యం కావాలని సూచించారు. బెదిరింపులు, ఒత్తిళ్లు, భయాలకు తలొగ్గకుండా రూల్ ఆఫ్ లా అమలు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే ఊరుకోబోనని డిజిపి హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని చెప్పుకొచ్చారు. కేసు నమోదు నుంచి నేరస్థుడికి శిక్ష పడే దాకా పోలీసులు ప్రొఫెషనల్‌గా వ్యవహారించాలని ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి విషయంలో కఠినంగా ఉండాలని హుకుం జారీ చేశారు. రాష్ట్రంలో ప్రతి ఏడాది 800 హత్యలు జరిగితే.. రోడ్డు ప్రమాదాల్లో 8 వేలమంది చనిపోతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు..

# శ్రీమాతా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**వరంగల్ అక్టోబర్ 10. సమయం న్యూస్) :** 37వ డివిజన్ కిలా వరంగల్ తూర్పు కోటలో శ్రీమాతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న తెలంగాణ శ్రమశక్తి అవార్డు గ్రహీత బిల్లా శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో శరత్ హాస్పిటల్ వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించారు మరియు మేడి కవర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది మరియు డాక్టర్ సిహెచ్ మణిదీప్ గారు 37 వ డివిజన్ లో ఉన్నటువంటి ప్రజలకు వైద్య పరీక్షలు వేశారు మరియు ఈసీజీ బ్లడ్ టెస్ట్ లు బీపీ చూడడం ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది స్థలము నల్లెల్ల గౌరయ్య ఇంటి ఆవరణలో ఈ కార్యక్రమంలో శ్రీ మాత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లిక అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ప్రధాన కార్యదర్శి నన్నపు సంజీవరావు కోశాధికారి కొత్తగట్టు కల వీరికి శ్రమశక్తి అవార్డు గ్రహీత బిల్లా శ్రీకాంత్ గారు సన్మానం చేయడం జరిగినది సంస్థకార్యవర్గము బి రజిని మరియు వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

11-10-25 Samayam_Layout 1 10/11/2025 3:03 AM Page 8



## నారాయణపేట జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సహకార ఎన్నికల అధికారిగా-శంకరాచారి

● రహస్య బ్యాలెట్ ద్వారా జరిగే ఎన్నికలకు ప్రతి సభ్యులు హాజరుకావాలి ఎన్నికల అధికారి-శంకరాచారి






**నారాయణపేట, అక్టోబర్,10(సమయం న్యూస్) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పదవీకాలం ముగియడంతో జిల్లా కలెక్టర్ నారాయణపేట ఆదేశాలతో సహకార అధికారి శంకరాచార్య ఎన్నికల అధికారిగా నియమించారు. మహాజన సమావేశాన్ని కనీసం 21 రోజుల ముందస్తు నోటీసు ఈనెల 14న స్కిల్ డెవలప్మెంట్ సింగారం చౌరస్తాలో ఉదయం 11 గంటలకు నిర్వహించడానికి నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశానికి 15 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక ఆఫీసు బేరాలు అయినా చైర్మన్ వైస్ చైర్మన్ ట్రెజరర్ రాష్ట్ర కార్యవర్గ నాయకుల ఎన్నిక జరుగుతుంది. రహస్య బ్యాలెట్ ద్వారా జరిగే ఎన్నికలకు ప్రతి సభ్యులు హాజరుకావాలని ఎన్నికల అధికారి శంకరాచారి తెలిపారు.

## గుండుమాల్ రైతు వేదికలో రైతు అవగాహన సదస్సు

● కోస్గి (ఎం ఏ ఓ) రామకృష్ణ

● పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి-జాన్ సుధాకర్



**గుండుమాల్ మండలం, అక్టోబర్,10(సమయం న్యూస్) :** కోస్గి రైతు అవగాహన సదస్సును నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంగుండుమల్ రైతు వేదికలో నిర్వహించినట్లు కోస్గి మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో సమాచార హక్కు చట్టం (RTI Act – 2005) పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్బంగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ హాజరై సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజా సేవల్లో పారదర్శకత, బాధ్యతాయుతం ఎలా సాధ్యమవుతుందో వివరించారు. దరఖాస్తు విధానం, అప్పీల్ ప్రక్రియలు, సమయ పరిమితులు వంటి అంశాలపై వివరించారు. అదేవిధంగా ప్రస్తుత బుతుపరమైన పరిస్థితులు, పురుగులు మరియు తెగుళ్ల నియంత్రణ, కాటన్ కప్పాస్ యాప్, పత్తి కొనుగోలు, పంట నామోదు వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎం ఓ గుండుమల్ రమేష్,ఏఈ ఓ గుండుమాల్ హర్ష మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో తెలంగాణ బెల్లం చాయ్ దుకాణం ఘనంగా ప్రారంభం



**మేడ్చల్ మల్కాజిగిరి సమయం న్యూస్ అక్టోబర్ 10 :** ఈరోజు మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సమీపంలో తెలంగాణ బెల్లం చాయ్దుకాణం ప్రారంభోత్సవం వేడుకగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, యువత ఉపాధి అవకాశాలను స్వయంగా సృష్టించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. నిర్వాహకుడు అరుణ్‌ను అభినందిస్తూ, యువత ఆర్థికంగా ముందుకెళ్లేందుకు ఇలాంటి సాహసాలు అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీ జగదీష్ బిఆర్ఎస్ నాయకులు జె.ఎ.సి వెంకన్న, మేకల రాము యాదవ్ చిన్న యాదవ్ ఉపేందర్ అనిల్, నరేష్ జనార్ధన్ నవీన్ రాజు వాసు తదితరులు పాల్గొన్నారు. అలాగే పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు, యువకులు, స్థానిక ప్రజలు, మరియు నిర్వాహకుడి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై దుకాణ ప్రారంభాన్ని హర్షించారు. అంత్యంగా తెలంగాణ బెల్లం చాయ్ ద్వారా ఆరోగ్యవంతమైన పానీయాన్ని అందించడమే కాక, యువతలో స్వయం ఉపాధికి ప్రోత్సాహం కలిగించడమే లక్ష్యమని నిర్వాహకుడు అరుణ్ తెలిపారు.

# ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి

● సోమవారం నుంచి 10 రోజుల పాటు

● ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ జిల్లా కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్ 10:( సమయం న్యూస్ )** ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పారిశుధ్య నిర్వహణపై మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం నగరంలో మరింత మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేపట్టేందుకు సోమవారం (అక్టోబర్ 13) నుంచి ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ 10 రోజుల పాటు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నగర వ్యాప్తంగా పేరుకు పోయిన చెత్తను శుభ్రం చేయాలని, మురుగునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జవాన్ నుంచి సహాయ కమీషనర్ వరకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధతో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని అన్నారు. చెత్త తో ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసిన తర్వాత ముందు, ఆ తరువాత తేడాను తెలియజేసేలా ఫోటోలు తీయాలని, ప్రత్యేక పారిశుధ్య నిర్వహణకు అవసరమైన అదనపు లేబర్, ఎక్విప్మెంట్ అందుబాటులో పెట్టడం జరుగుతుందని అన్నారు. నగరంలోని ప్రధాన రోడ్లు, అంతర్గత రోడ్లలో ఎక్కడ చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, వర్షాల వల్ల పేరుకుపోయిన మట్టి తొలగించాలని అన్నారు. జవాన్ వారీగా రోజుకు ఏ ప్రాంతంలో ఎన్ని కిలోమీటర్ల రోడ్లు శుభ్రం చేస్తున్నారు తెలియజేసేలా ప్రొఫార్మా తయారు చేయాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ క్రింద శానిటేషన్ నిర్వహించిన ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని, అక్కడ ఎటువంటి మార్పు లేకుండా అపరిశుభ్రంగా ఉన్నట్లు తెలిస్తే సంబంధిత జవాన్, ఇతర అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ సందర్భంగా శానిటేషన్ జవాన్, సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు జవాన్ తన పరిధిలోని పారిశుధ్య కార్మికులు ఉదయం సకాలంలో రిపోర్ట్ చేసేలా చూడాలని, అందరికంటే ముందే జవాన్ వచ్చి ఫీల్డ్ లో ఉండాలని, వార్డు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న డ్రైయిన్ పూడిక తీత పనులు చేపట్టాలని అన్నారు. ఏ రోజు తీసిన పూడ కతీత అదే రోజు అక్కడి నుంచి తొలగించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. పబ్లిక్ పార్క్, బస్ స్టాప్స్, పబ్లిక్ టాయిలెట్స్ పూర్తిగా శుభ్రం చేయాలని అన్నారు. నగరంలో ఉన్న ఖాళీ స్థలాలను 100 శాతం శుభ్రం చేయాలని, అక్కడ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. ప్రైవేట్ ఖాళీ స్థలాలు శుభ్రం చేసుకునేలా యజమానులకు నోటిసులు జారీ చేయాలని అన్నారు. రోడ్డు మీద నిర్మాణ వ్యర్థాలు, ఎక్కడ ఇసుక, కంకర వంటి నిర్మాణ పదార్థాలు ఉండటానికి వీలు లేదని అన్నారు. నగరంలో ఎక్కడ పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న ఫుట్ పాత్ లను నీటితో కడిగి శుభ్రం చేయాలని అన్నారు. నగరంలో హెూటల్స్, వ్యాపార, వాణిజ్య సంస్థలు బయట ఎక్కడైనా చెత్త వేసినట్లయితే వారి లైసెన్సులు రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ద్వారా వచ్చిన మార్పు స్పష్టంగా తెలియజేసేలా రికార్డు మెయింటెయిన్ చేయాలని అన్నారు. ప్రతి చోట శుభ్రం చేయడానికి ముందు, తర్వాత పరిస్థితులను వివరించేలా ఫోటోలు తీయాలని అన్నారు. 10 రోజులకు సంబంధించి జవాన్ కు కార్యాచరణ అందించాలని అన్నారు. నగరంలో 15 రోజులలో ప్రధాన రహదారిపై ఎక్కడా గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు, సూపర్వైజర్, జవాన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం మున్సిపల్ పరిధిలో తనిఖీలు

### నాణ్యతపై దృష్టి సారించిన కమిషనర్

**జిన్నారం, అక్టోబర్ 10 (సమయం న్యూస్):** బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని పలు హెూటల్స్ మరియు రెస్టారెంట్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించిన కమిషనర్, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కవర్లు, కప్పులు వాడుతున్న హెూటల్స్ పై జరిమానాలు విధించి, భవిష్యత్తులో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని హెచ్చరించారు. తనిఖీల అనంతరం కమిషనర్ బి. కిషన్ డంపింగ్ యార్డు ను కూడా సందర్శించి, వ్యర్థాల నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. మల్లికార్జున స్వామి, రెవెన్యూ ఆఫీసర్ నర్సింలు, సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వం సరైన నిబంధనలు పాటించకుండా బీసీ వర్గాలను మభ్య పెట్టడం ఎంతవరకు సమంజసం



**బొంరస్ పేట మండలం, అక్టోబర్,10(సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం సరైన నిబంధనలు పాటంచకుండా బీసీ వర్గాలను మభ్య పెట్టడం ఎంతవరకు సమంజసమని బీజేపీ నాయకులు బాబయ్య నాయుడు, జగదీశ్వర్ తదితరులు అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట్ మండల కేంద్రంలో ఎన్నికల అధికారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లు ప్రకటించి నామినేషన్ ల స్వీకరణకు సిద్ధం కాగా రాజకీయ కుట్రతో కోర్టు లో కేసు వేయడంతో ఎన్నికలు వాయిదా పడటం జరిగిందని ఆరోపించారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకము అన్నారు. ఈ కార్యక్రమంలో దశరథ్, పుట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 277 చలాన్లు

## రూ.80 వేల జరిమానాలు

**కరీంనగర్, అక్టోబర్ 10 (సమయం న్యూస్):** ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 277 చలాన్లు, రూ. 79,845 జరిమానాను పెండిరగులో పెట్టాడు ఓ ద్విచక్ర వాహనచోదకుడు. ఇంత భారీమొత్తంలో చలాన్లు పడినప్పటికీ సదరు వాహనదారుడు ఐదేళ్లుగా యథేచ్ఛగా నగరంలో చక్కర్లు కొడుతున్నాడు. చలాన్లు పడితే ఏంటి.. నేను కడతానా? పట్టుబడతానా? అనుకున్నాడో ఏమో కానీ, చివరకు శుక్రవారం కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులకు చిక్కడంతో నోరెళ్లబెట్టాడు. నగరంలోని సిక్కువాడి ప్రాంతంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పీ. రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం తనిఖీలు చేపట్టారు. ఇదే సమయంలో అటుగా వెళ్తున్న హీరో యూనికార్న్ ద్విచక్ర వాహనం (టీఎస్ 02 ఈఎక్స్ 1395) ఆపి తనిఖీ చేయగా, కరీంనగర్ నగరం పరిధిలో భారీ సంఖ్యలో ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసినట్లు ధృవీకరించారు. కరీంనగర్‌లోని గోదాంగడ్డకు చెందిన ఆర్ఎంపీ అబ్దుల్ ఖయ్యూమ్ (37) కు చెందిన ఈ వాహనంపై జూన్ 8, 2019 నుంచి డిసెంబర్ 25, 2024 వరకు ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి 277 చలాన్లు నమోద్కెనట్లు గుర్తించారు. ఇందుకుగాను రూ. 79,845/– జరిమానా బకాయి ఉన్నట్లు, అయినప్పటికీ సదరు వ్యక్తి నిర్భయంగా వాహనంపై తిరుగుతుండడం పోలీసులను విస్మయానికి గురిచేసింది. ఈ మేరకు వాహనాన్ని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



# నోటి దుర్వాసన సమస్యతో సతమతం అవుతున్నారా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!

నోటి దుర్వాసన సమస్య అనేది సహజంగానే చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తుంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. నోటి దుర్వాసన సమస్య ఉంటే నలుగురిలో మాట్లాడేందుకు వెనుకాడుతుంటారు. దీర్ఘకాలికంగా జీర్ణ సమస్యలు ఉన్నా, పలు రకాల మెడిసిన్లను వాడుతున్నా, నోట్లో ఆహార పదార్థాలు ఇరుక్కుపోయినా, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు ఉన్నా నోరు దుర్వాసనగా ఉంటుంది. అయితే నోటి దుర్వాసనను తగ్గించుకునేందుకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పలు పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. దీంతో నోట్లోని బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన నుంచి విముక్తి లభిస్తుంది. అలాగే దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇక నోటి దుర్వాసనను తగ్గించే ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.



**మసాలా దినుసులు..**

నోరు దుర్వాసన ఉన్నవారు ఎల్లప్పుడూ నోటిని శుభ్రంగా ఉంచుకోవాలి. దంతాల మధ్య ఎలాంటి ఆహారాలు చిక్కుకుపోకుండా చూసుకోవాలి. రోజుకు 2 సార్లు బ్రష్ చేయాలి. దంతాల మధ్య ఉన్న ఆహారాలను తొలగించాలి. అలాగే నాలుకను సైతం శుభ్రం చేసుకోవాలి. నీళ్లను తగిన మోతాదులో తాగాలి. చక్కెర ఉండే పదార్థాలు లేదా పానీయాలను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేస్తే మంచిది. ఉప్పు నీటితో తరచూ నోటిని పుక్కిలిస్తుండాలి. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా యాపిల్ సైడర్ వెనిగర్‌ను వేసి బాగా కలిపి ఆ మిశ్రమాన్ని నోట్లో పోసుకుని పుక్కిలిస్తున్నా కూడా నోటి దుర్వాసన తగ్గుతుంది. లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క వంటి మసాలా దినుసులను నోట్లో వేసుకుని నమిలి తింటుండాలి. దీని వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన నుంచి ఉపశమనం లభిస్తుంది. భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటున్నా కూడా ఫలితం ఉంటుంది.

**హెర్బల్ టీలు..**

పుదీనా ఆకులను నోట్లో వేసుకుని నమిలి తింటున్నా కూడా నోటి దుర్వాసన తగ్గుతుంది. ఈ ఆకుల్లో క్లోరోఫిల్ ఉంటుంది. ఇది సహజసిద్ధమైన డియోడరైజర్‌గా పనిచేస్తుంది. దీని వల్ల నోటి దుర్వాసన తగ్గిపోతుంది. అల్లంతో తయారు చేసిన హెర్బల్ టీని సేవిస్తుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అల్లంలో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు నోరు, దంతాలు, చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. పెప్పర్ మింట్ టీని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు నోట్లోని బ్యాక్టీరియాను తొలగిస్తాయి. దీంతో సమస్య తగ్గుతుంది. రోజూ 15 నిమిషాల పాటు ఉదయం పరగడుపునే ఆయిల్ పుల్లింగ్ చేసేవారికి నోటి దుర్వాసన ఉండదు. ఇందుకు గాను ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనె లేదా నువ్వుల నూనెను తీసుకుని నోట్లో పోసి 15 నిమిషాల పాటు నోరు అంతా ఆ నూనెను తిప్పుతూ బాగా పుక్కిలించాలి. అనంతరం కడిగేయాలి. దీని వల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది.

**దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉంటే..?**

యాపిల్ పండ్లను లేదా క్యారెట్లను రోజూ తినేవారికి దంతాలు, నోరు, చిగుళ్ల సమస్యలు ఉండవు. నోటి దుర్వాసన ఉన్నవారు పలు ఆహారాలకు దూరంగా ఉండాల్సి ఉంటుంది. ఉల్లిపాయలు, వెల్లుల్లి వంటి ఆహారాలను తినకూడదు. నోటి దుర్వాసన ఉందంటే కొన్ని సార్లు అది వేరే ఏదైనా వ్యాధికి సూచనగా కూడా భావించాలి. సాధారణంగా పలు రకాల దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నా కూడా నోటి దుర్వాసన అంత సులభంగా తగ్గదు. చిగుళ్ల వ్యాధులు, తీవ్రమైన గ్యాస్ ట్రబుల్, టాన్సిల్స్, సైనస్ ఇన్‌ఫెక్షన్లు, డయాబెటిస్, కిడ్నీలు, లివర్ వ్యాధులు ఉన్నా కూడా నోటి దుర్వాసన వస్తుంటుంది. కనుక ఏ చిట్కాలను పాటించినా సమస్య తగ్గడం లేదు అంటే ఏదైనా వ్యాధి ఉందేమోనని భావించాలి. అప్పుడు వైద్యులను కలిసి అవసరం అయిన మేరకు పరీక్షలు చేయించుకుని, అనంతరం చికిత్స తీసుకోవాలి. దీంతో వ్యాధి తగ్గడమే కాక నోటి దుర్వాసన కూడా దానంతట అదే తొలగిపోతుంది.

# కరివేపాకులను నేరుగా తినడం ఇష్టం లేదా..?

## అయితే వాటి నీళ్లను తాగినా చాలు, అనేక లాభాలు కలుగుతాయి..!



కరివేపాకులను మనం నిత్యం వంటల్లో వేస్తుంటాం. వీటిని వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. అయితే కరివేపాకులను వంటల్లో వేస్తారు కానీ తినేటప్పుడు మాత్రం పక్కన పెడతారు. కానీ ఆయుర్వేద ప్రకారం కరివేపాకులు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అందువల్ల కరివేపాకులను రోజూ తినాల్సి ఉంటుంది. అయితే వీటిని నేరుగా తినలేమని అనుకునేవారు ఈ ఆకులను నీటిలో వేసి మరిగించి తాగుతుండాలి. దీని వల్ల కూడా అనేక లాభాలను పొందవచ్చు. కరివేపాకుల నీళ్లను సేవించడం వల్ల పలు వ్యాధులు నయం అవుతాయి. అనేక పోషకాలు సైతం లభిస్తాయి. ఈ నీళ్లు మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. కరివేపాల నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో ఏదైనా ఒక సమయంలో తాగవచ్చని వారు సూచిస్తున్నారు.

**రక్తహీనతకు..**

కరివేపాకుల నీళ్లను తాగడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. కరివేపాకుల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇవి అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. కరివేపాకుల్లో ఉండే పలు సమ్మేళనాలు జీర్ణాశయ ఎంజైమ్‌లను యాక్టివేట్ చేస్తాయి. దీని వల్ల జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కరివేపాకుల్లో ఐరన్, ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటాయి. ఫోలిక్ యాసిడ్ వల్ల ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీనివల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తహీనతతో బాధపడుతున్నవారికి కరివేపాకుల నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. ఈ నీళ్లను తాగడం వల్ల శరీరం ఉత్తేజంగా మారి యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గుతాయి. కరివేపాకుల్లో ఉండే బయో యాక్టివ్ సమ్మేళనాల కారణంగా శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా గ్రహిస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు రోజూ కరివేపాకుల నీళ్లను సేవిస్తుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. షుగర్ లెవల్స్ ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

కరివేపాకుల్లో ఫ్లేవనాయిడ్స్, టానిన్స్, కార్బజోల్ ఆల్కలాయిడ్స్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలోని వాపులు తగ్గుతాయి. దీంతో ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కరివేపాకుల నీళ్లను తాగడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. కరివేపాల నీళ్లను సేవిస్తుంటే యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో ఆమ్లాలు సమృద్ధిగా లభించి శిరోజాలకు పోషణ లభిస్తుంది. దీంతో జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు పొడవుగా, ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువు తగ్గాలనుకునే వారికి కూడా కరివేపాకుల నీళు ఎంతో మేలు చేస్తాయి. ఈ నీళ్లను సేవించడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇలా కరివేపాకుల నీళ్లను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే పలు రకాల అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ నీళ్లను తాగకూడదు. లో షుగర్ లేదా లోబీపీ ఉన్నవారు ఈ నీళ్లను తాగకూడదు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, అలర్జీలు ఉన్నవారు, శస్త్ర చికిత్స చేయించుకున్న వారు లేదా చేయించుకోబోయే వారు ఈ నీళ్లను తాగరాదు. కరివేపాకుల నీళ్లను తయారు చేశాక అవసరం అనుకుంటే రుచి కోసం అందులో కాస్త నిమ్మరసం, తేనె వంటివి కలిపి తాగవచ్చు. ఇలా ఈ నీళ్లను తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# జుట్టు రాలడం ఇబ్బంది పెడుతుందా..?

## అన్ని రకాల జుట్టు సమస్యలకు కలబందను ఇలా వాడండి..!



ప్రస్తుతం చాలా మంది జుట్టు సంబంధిత సమస్యలతో సతమతం అవుతున్నారు. జుట్టు రాలడంతోపాటు చుండ్రు, జుట్టు పొడిబారడం వంటి సమస్యలు చాలా మందిని ఇబ్బంది పెడుతున్నాయి. జుట్టు రాలేందుకు అనేక కారణాలు ఉంటాయి. కాలుష్యం, నివసిస్తున్న వాతావరణం, వాడుతున్న నీరు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉండడం, ఒత్తిడి, ఆందోళన ఎక్కువగా ఉండడం, హార్మోన్ల సమస్యలు వంటి అనేక కారణాల వల్ల జుట్టు రాలుతుంది. అలాగే జుట్టు కుదుళ్ల వద్ద దురద కూడా వస్తుంది. దీంతో చుండ్రు పెరుగుతుంది. అయితే ఈ సమస్యలన్నింటికీ కలబంద చక్కని పరిష్కారాన్ని చూపిస్తుంది. కలబంద మొక్కలు మన అందరి ఇళ్లలోనూ పెరుగుతాయి. కలబంద గుజ్జును తాజాగా సేకరించి దాన్ని జుట్టుకు రాస్తుంటే జుట్టు సమస్యలు అన్నింటి నుంచి బయట పడవచ్చు. అందుకు గాను కలబందతో పలు ఇంటి చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**కలబంద, కొబ్బరినూనె..**


2 టేబుల్ స్పూన్ల తాజా కలబంద గుజ్జును సేకరించాలి. అందులో 1 టేబుల్ స్పూన్ కొబ్బరినూనెను వేసి బాగా కలపాలి. అవసరం అనుకుంటే కొబ్బరినూనెను కాస్త వేడి చేయవచ్చు. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు తగిలేలా బాగా రాయాలి. తరువాత 30 నుంచి 60 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. అనంతరం తలస్నానం చేయాలి. ఈ చిట్కాను వారానికి ఒకసారి పాటిస్తే చాలు, శిరోజాల సమస్యలు అన్నీ తొలగిపోతాయి. అలాగే 2 టేబుల్ స్పూన్ల కలబంద గుజ్జు, 2 టేబుల్ స్పూన్ల పెరుగు, 1 టీస్పూన్ తేనెను తీసుకుని బాగా కలిపి మిశ్రమంలా చేయాలి. దీన్ని జుట్టుకు బాగా రాయాలి. 20 నుంచి 30 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఈ చిట్కాను కూడా వారంలో ఒకసారి పాటించవచ్చు. దీంతో శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

**కలబంద, ఉల్లిపాయల రసం..**

కలబంద గుజ్జులో ఉల్లిపాయల రసం కలిపి రాస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఒక ఉల్లిపాయను కట్ చేసి మిక్సీలో వేసి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. అందులో 1 టేబుల్ స్పూన్ మోతాదులో కలబంద గుజ్జును కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్లకు తగిలేలా బాగా రాయాలి. 1 గంట సేపు వేచి ఉన్నాక తలస్నానం చేయాలి. ఇలా వారంలో ఒకసారి చేస్తుంటే జుట్టు సమస్యలు తగ్గిపోతాయి. కలబంద గుజ్జులో మెంతులను కలిపి కూడా జుట్టుకు రాయవచ్చు. 2 టేబుల్ స్పూన్ల మెంతులను నీటిలో వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ మెంతులను మెత్తని పేస్ట్‌లా మార్చాలి. అందులో 3 టేబుల్ స్పూన్ల మోతాదులో కలబంద గుజ్జును కలిపి మిశ్రమంలా చేయాలి. దీన్ని జుట్టుకు బాగా పట్టించాలి. గంట సేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఈ హెయిర్ ప్యాక్‌ను కూడా వారంలో ఒకసారి ఉపయోగించవచ్చు. దీంతో కూడా జుట్టు సమస్యలను తొలగించుకోవచ్చు.

**జాగ్రత్తలు తప్పనిసరి..**

కలబంద మనకు ఆరోగ్య ప్రయోజనాలను మాత్రమే కాదు, సౌందర్య పరంగా కూడా లాభాలను అందిస్తుంది. అయితే కలబంద అందరికీ పడదు. కొందరికి అలర్జీ ఉంటుంది. కనుక అలర్జీ ఉన్నవారు ముందుగా కలబందతో ప్యాచ్ టెస్ట్ చేయాలి. అందుకు గాను కొద్ది మొత్తంలో కలబంద గుజ్జును తీసుకుని చర్మంపై రాసి కాసేపు ఆగి చూడాలి. ఎలాంటి అలర్జీ రియాక్షన్ రాకపోతే మీరు కలబంద గుజ్జును ఉపయోగించవచ్చు. కలబంద గుజ్జుకు అలర్జీ ఉంటే చర్మం ప్రభావితమవుతుంది. వెంటనే చర్మంపై దురదలు, దద్దుర్లు వస్తాయి. కనుక అలర్జీ ఉన్నవారు కలబంద గుజ్జును ఉపయోగించకూడదు. ఇక కలబంద గుజ్జు సహజసిద్ధంగా లభించింది అయి ఉండాలి. అలా ఉంటేనే ఎక్కువ ఫలితం ఉంటుంది. ఏదైనా ఒక చిట్కాను మాత్రమే తరచూ పాటించాలి. దీంతో మెరుగైన ఫలితం లభిస్తుంది. ఇలా కలబందను వాడితే జుట్టు సమస్యలు అన్నింటికీ చెక్ పెట్టవచ్చు.




# అసలు మనకు క్యాల్షియం ఎందుకు అవసరం..?

## రోజుకు ఎంత మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది..?

మన శరీరానికి కావల్సిన అనేక పోషకాల్లో క్యాల్షియం కూడా ఒకటి. ఇది మినరల్స్ జాబితాకు చెందుతుంది. శరీరంలో అనేక విధులు సక్రమంగా నిర్వహించబడేందుకు సహాయం చేస్తుంది. ఎముకల నిర్మాణానికి దోహదం చేస్తుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మన శరీరంలో 99 శాతం మేర క్యాల్షియం ఎముకలు, దంతాల్లోనే ఉంటుంది. అయితే క్యాల్షియం లోపం ఉంటే ఎముకలు, దంతాలు బలహీనంగా మారుతాయి. వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధ వ్యాధులు వస్తాయి. దీంతో ఎముకలు బలహీనంగా మారి విరిగిపోయే అవకాశాలు ఉంటాయి. కనుక మన శరీరంలో క్యాల్షియం స్థాయిలు తగ్గకుండా చూసుకోవాలి. ముఖ్యంగా వయస్సు మీద పడుతున్నవారు క్యాల్షియం ఉండే ఆహారాలను ఎక్కువగా తింటుండాలి. లేదంటే శరీరం బలహీనంగా మారుతుంది.

**ఎన్నో పనులకు క్యాల్షియం అవసరం..**

క్యాల్షియం వల్ల కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శరీరంలో తగినంత క్యాల్షియం లేకపోతే కండరాలు సైతం బలహీనంగా మారుతాయి. కండరాల నొప్పులు వస్తాయి. నాడీ మండల వ్యవస్థకు, మెదడు పనితీరుకు కూడా క్యాల్షియం దోహదం చేస్తుంది. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా ఉండేందుకు, శరీరంలో అంతర్గతంగా రక్తస్రావం జరగకుండా ఉండేందుకు క్యాల్షియం సహాయం చేస్తుంది. మన శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్లకు, ఎంజైమ్‌ల చర్యలకు కూడా క్యాల్షియం ఎంతగానో అవసరం అవుతుంది. కనుక క్యాల్షియం లోపం రాకుండా చూసుకోవాల్సి ఉంటుంది. అందకు గాను క్యాల్షియం ఉండే ఆహారాలను రోజూ తింటుండాలి. దీంతో అన్ని జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

**రోజూ ఎంత మోతాదులో కావాలి..?**

క్యాల్షియం మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది. పాలు, చీజ్, పెరుగు, సోయా పాలు, బాదం పాలు, ఓట్స్ పాలు, ఆవు పాలు, పాలకూర, తోటకూర, బచ్చలికూర, చేపలు, సోయా టోఫు, పప్పు దినుసులు, గసగసాలు, నువ్వులు, చియా విత్తనాలు, బాదంపప్పుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. కనుక వీటిని రోజూ తింటుంటే క్యాల్షియం లోపం నుంచి బయట పడవచ్చు. ఇక 4 నుంచి 8 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులకు రోజుకు 1000 మిల్లీగ్రాముల మోతాదులో క్యాల్షియం అవసరం ఉంటుంది. అలాగే 9 నుంచి 18 ఏళ్లు ఉన్నవారికి 1300 మిల్లీగ్రాములు, 19 నుంచి 50 ఏళ్లు ఉన్నవారికి 1000 మిల్లీగ్రాములు, 51 ఏళ్లు పైబడిన వారికి రోజుకు 1200 మిల్లీగ్రాముల మోతాదులో క్యాల్షియం అవసరం ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు రోజుకు 1300 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభించేలా చూసుకోవాలి.

**డాక్టర్ సూచనతోనే..**

క్యాల్షియం లోపం ఉన్నవారికి వైద్యులు పరీక్షలు చేసి నిర్ధారణ చేస్తారు. క్యాల్షియం లోపం ఉంటే ఎముకలు తరచూ విరగడం లేదా నొప్పులు ఉంటాయి. కిడ్నీ స్టోన్లు తరచూ ఏర్పడుతాయి. క్యాల్షియం లోపం ఉన్నట్లు పరీక్షల్లో తేలితే వైద్యులు ట్యాబ్లెట్లను సైతం ఇస్తారు. రోజుకు 2000 మిల్లీగ్రాముల మోతాదులో లేదా అంతకన్నా తక్కువ మోతాదులో వైద్యులు సూచించిన కాలం పాటు క్యాల్షియం ట్యాబ్లెట్లను వాడాల్సి ఉంటుంది. క్యాల్షియం ట్యాబ్లెట్లను డాక్టర్ సూచన లేకుండా వాడకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. తీవ్ర అనారోగ్య సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంటుంది. క్యాల్షియం అధికంగా ఉంటే కడుపు నొప్పి, విరేచనాలు, కిడ్నీ స్టోన్లు వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ ఆయా ఆహారాలను తీసుకుంటే క్యాల్షియం లోపం నుంచి బయట పడవచ్చు.

11-10-25 Samayam_Layout 1 10/11/2025 3:03 AM Page 10





# ఆర్టీఐ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి

**ఆదిలాబాద్, అక్టోబర్,10(సమయం న్యూస్) :** ఆర్టీఐ చట్టంపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పెన్ గంగా భవన్ లో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ చట్టం పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఆర్టీఐ చట్టం సమర్ధవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం, ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక మైలురాయి చట్టం గా ఉందన్నారు. ప్రభుత్వం నుంచి సమాచారం పొందే హక్కు గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 5 నుంచి 12 వరకు ఆర్టీఐ వారోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారని అన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఉంటారన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి కిందిస్థాయి సిబ్బందికి చట్టంపై అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**ఆదిలాబాద్, అక్టోబర్,10(సమయం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహించే ఆశ వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని మండల వైద్యాదికారి ఎండి సద్దాం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశ వర్కర్ల సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ముందుగా నెలవారి ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు, టీబీ, కుష్ఠ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.




# ఆర్టీఐ చట్టం పారదర్శకంగా అమలు చేయాలి




## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి, అక్టోబర్,10(సమయం న్యూస్) :** సమాచార హక్కు చట్టం పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఆర్టీఐ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు, డివిజన్ ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల ఆర్టీఐ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీఐ ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలు, చట్టం అమలు తీరుపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ఈ చట్టం తీసుకువచ్చారని తెలిపారు. ఆర్టీఐ చట్టం లక్ష్యాన్ని నెరవేర్చేలా అన్ని కార్యాలయాల పీఐఓలు ప్రజలు అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందించాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా ఆర్టీఐ చట్టం అమలు మార్గదర్శకాల ప్రకారం అమలు చేస్తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) విక్టర్, జిల్లా లోకల్ బాడీ చందర్ నాయక్, డీఆర్ఓ మధుమోహన్, ఎల్లారెడ్డి, ఆర్డీఓ పార్థసింహారెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏఓ, సెక్షన్ ఆఫీసర్లు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పీఐఓలు తదితరులు పాల్గొన్నారు.






# అసలు మనకు క్యాల్షియం ఎందుకు అవసరం..?

## రోజుకు ఎంత మోతాదులో తీసుకోవాల్సి ఉంటుంది..?

మన శరీరానికి కావల్సిన అనేక పోషకాల్లో క్యాల్షియం కూడా ఒకటి. ఇది మినరల్స్ జాబితాకు చెందుతుంది. శరీరంలో అనేక విధులు సక్రమంగా నిర్వహించబడేందుకు సహాయం చేస్తుంది. ఎముకల నిర్మాణానికి దోహదం చేస్తుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మన శరీరంలో 99 శాతం మేర క్యాల్షియం ఎముకలు, దంతాల్లోనే ఉంటుంది. అయితే క్యాల్షియం లోపం ఉంటే ఎముకలు, దంతాలు బలహీనంగా మారుతాయి. వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధ వ్యాధులు వస్తాయి. దీంతో ఎముకలు బలహీనంగా మారి విరిగిపోయే అవకాశాలు ఉంటాయి. కనుక మన శరీరంలో క్యాల్షియం స్థాయిలు తగ్గకుండా చూసుకోవాలి. ముఖ్యంగా వయస్సు మీద పడుతున్నవారు క్యాల్షియం ఉండే ఆహారాలను ఎక్కువగా తింటుండాలి. లేదంటే శరీరం బలహీనంగా మారుతుంది.

**ఎన్నో పనులకు క్యాల్షియం అవసరం..**

క్యాల్షియం వల్ల కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శరీరంలో తగినంత క్యాల్షియం లేకపోతే కండరాలు సైతం బలహీనంగా మారుతాయి. కండరాల నొప్పులు వస్తాయి. నాడీ మండల వ్యవస్థకు, మెదడు పనితీరుకు కూడా క్యాల్షియం దోహదం చేస్తుంది. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా ఉండేందుకు, శరీరంలో అంతర్గతంగా రక్తస్రావం జరగకుండా ఉండేందుకు క్యాల్షియం సహాయం చేస్తుంది. మన శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్లకు, ఎంజైమ్‌ల చర్యలకు కూడా క్యాల్షియం ఎంతగానో అవసరం అవుతుంది. కనుక క్యాల్షియం లోపం రాకుండా చూసుకోవాల్సి ఉంటుంది. అందకు గాను క్యాల్షియం ఉండే ఆహారాలను రోజూ తింటుండాలి. దీంతో అన్ని జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి.

**రోజూ ఎంత మోతాదులో కావాలి..?**

క్యాల్షియం మనకు అనేక ఆహారాల్లో లభిస్తుంది. పాలు, చీజ్, పెరుగు, సోయా పాలు, బాదం పాలు, ఓట్స్ పాలు, ఆవు పాలు, పాలకూర, తోటకూర, బచ్చలికూర, చేపలు, సోయా టోఫు, పప్పు దినుసులు, గసగసాలు, నువ్వులు, చియా విత్తనాలు, బాదంపప్పుల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. కనుక వీటిని రోజూ తింటుంటే క్యాల్షియం లోపం నుంచి బయట పడవచ్చు. ఇక 4 నుంచి 8 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులకు రోజుకు 1000 మిల్లీగ్రాముల మోతాదులో క్యాల్షియం అవసరం ఉంటుంది. అలాగే 9 నుంచి 18 ఏళ్లు ఉన్నవారికి 1300 మిల్లీగ్రాములు, 19 నుంచి 50 ఏళ్లు ఉన్నవారికి 1000 మిల్లీగ్రాములు, 51 ఏళ్లు పైబడిన వారికి రోజుకు 1200 మిల్లీగ్రాముల మోతాదులో క్యాల్షియం అవసరం ఉంటుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు రోజుకు 1300 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభించేలా చూసుకోవాలి.

**డాక్టర్ సూచనతోనే..**

క్యాల్షియం లోపం ఉన్నవారికి వైద్యులు పరీక్షలు చేసి నిర్ధారణ చేస్తారు. క్యాల్షియం లోపం ఉంటే ఎముకలు తరచూ విరగడం లేదా నొప్పులు ఉంటాయి. కిడ్నీ స్టోన్లు తరచూ ఏర్పడుతాయి. క్యాల్షియం లోపం ఉన్నట్లు పరీక్షల్లో తేలితే వైద్యులు ట్యాబ్లెట్లను సైతం ఇస్తారు. రోజుకు 2000 మిల్లీగ్రాముల మోతాదులో లేదా అంతకన్నా తక్కువ మోతాదులో వైద్యులు సూచించిన కాలం పాటు క్యాల్షియం ట్యాబ్లెట్లను వాడాల్సి ఉంటుంది. క్యాల్షియం ట్యాబ్లెట్లను డాక్టర్ సూచన లేకుండా వాడకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. తీవ్ర అనారోగ్య సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంటుంది. క్యాల్షియం అధికంగా ఉంటే కడుపు నొప్పి, విరేచనాలు, కిడ్నీ స్టోన్లు వంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ ఆయా ఆహారాలను తీసుకుంటే క్యాల్షియం లోపం నుంచి బయట పడవచ్చు.

# సైన్సును కళకు జోడిస్తే మరింత మెరుగైన ఫలితాలు

## జిల్లా విద్యాధికారి మొండయ్య

**కరీంనగర్, అక్టోబర్,10(సమయం న్యూస్) :** సైన్సుకు కళను జోడిస్తే విద్యార్థులు మరింత ప్రభావవంతంగా నేర్చుకొని మెరుగైన ఫలితాలు సాధిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం మొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కళాభారతిలో పాఠశాల విద్యాశాఖ కరీంనగర్ జిల్లా స్థాయి 'సైన్స్ డ్రామా ఫెస్టివల్- ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రాన్ని కళ, సాంస్కృతిక అంశాలతో మేళవించినప్పుడు బోధనాభ్యసన ప్రక్రియల్ని సులభతరం చేయవచ్చన్నారు. బోధనను నాటకీకరణ చేయడం వల్ల ఉపాధ్యాయులు పిల్లల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంచవచ్చని వివరించారు. జిల్లా సైన్సు అధికారి చాడ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ విద్యా పరిశోధన సంస్థ తెలంగాణ ఆదేశాల మేరకు మానవ పురోగతికి సైన్స్ అండ్ టెక్నాలజీ అనే అంశం పైన విద్యార్థులకు ఈ డ్రామా ఫెస్టివల్ ను నిర్వహించినట్టు తెలియజేశారు. ఇందులో మొదటి స్థానం పొందిన పుదర్శన రాష్ట్రస్థాయికి పంపించ బడుతుందన్నారు. 34 పాఠశాల నుండి వచ్చినది విదార్థులు ఈ డ్రామా ఫెస్టివల్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గాజుల రవీందర్, నంది శ్రీనివాస్ కె.ఎస్.అనంతాచార్య, వి.ఆంజనేయులు, కొత్తకొండ సత్యనారాయణ, స్తంభంకాడి గంగాధర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతలు

**మొదటి బహుమతి:** ఆల్ఫోర్స్ హై స్కూల్ ,భగత్ నగర్




**ద్వితీయ బహుమతి :** కేజీబీవి, తిమ్మాపూర్

**తృతీయ బహుమతి:** మానేరు సెంట్రల్ స్కూల్.

ఇందులో మొదటి బహుమతి పొందిన పాఠశాల రాష్ట్ర స్థాయికి వెళ్తుందని సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి తెలిపారు.

11-10-25 Samayam_Layout 1 10/11/2025 3:03 AM Page 11



# డబుల్ సెంచరీ ముంగిట యశస్వి జైస్వాల్

**తొలి టెస్ట్ సెంచరీ మిస్ చేసుకున్న సాయి సుదర్శన్**
**అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో రెండో టెస్టు**
**318-2స్కోర్‌తో పటిష్ఠంగా టీమిండియా**



అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత్ స్కోర్‌తో 318-2 పటిష్ఠంగా ఉంది. క్రీజులో యశస్వీ జైస్వాల్ (173), శుభ్‌మన్ గిల్ (20) ఉన్నారు. రెండో రోజు కూడా ఇదే జోరు కొనసాగితే భారత్‌కు భారీ ఖాయం. వెస్టిండీస్ బౌలర్లలో వారికన్ రెండు వికెట్లు పడగొట్టాడు. టాస్ నెగ్గిన టీమ్‌ఇండియా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు జైస్వాల్- కేఎల్ రాహుల్ శుభారంభం ఇచ్చారు. 58 పరుగుల వద్ద భారత్ తొలి వికెట్ కోల్పోయింది. రాహుల్ (38 పరుగులు)ను వారికన్ ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చిన సాయి సుదర్శన్‌తో జైస్వాల్ జతకట్టాడు. ఈ ఇద్దరూ అద్భుతమైన భాగస్వామ్యం నెలకొల్పారు. విండీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ జట్టు స్కోర్ బోర్డును ముందుకు నడిపించారు. ఈ క్రమంలోనే జైస్వాల్ 145 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. అతడికిది టెస్టుల్లో 7వ శతకం. మరోవైపు సుదర్శన్ కూడా చక్కటి ఆటతో అలరించాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి శతకం దిశగా సాగాడు. కానీ 87 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద సుదర్శన్‌ను వారికన్ ఎల్‌బీడబ్ల్యూగా పెవిలియన్‌కు పంపాడు. దీంతో 2 వికెట్?కు 193 పరుగులు భారీ భాగస్వామ్యానికి తెర పడింది. టాస్ గెలిచిన గిల్.. ఏమాత్రం రెండో ఆలోచన లేకుండా బ్యాటింగ్ తీసుకున్నాడు. ఓపెనర్లు జైస్వాల్, కేఎల్ రాహుల్ (38) శుభారంభాన్నిచ్చారు. ముఖ్యంగా రాహుల్ కాస్త దూకుడుగా ఆడగా, జైస్వాల్ ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఆడాడు. ఇక జోరు కొనసాగించిన రాహుల్.. వర్రీకన్ బౌలింగ్ లో స్టంపౌట్ అయ్యాడు. దీంతో 58 పరుగుల వద్ద తొలి వికెట్ ను కోల్పోయింది. ఈ దశలో వన్ డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (165 బంతుల్లో 87, 12 ఫోర్లు)తో కలిసి జైస్వాల్ మరో వికెట్ పడకుండా లంచ్ విరామానికి వెళ్లారు. ఆ తర్వాత వీరిద్దరూ పర్యాటక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. లంచ్ విరామం తర్వాత ఫిఫ్టీ పూర్తి చేసుకున్న జైస్వాల్.. సెంచరీ వైపు దూసుకెళ్లాడు.



మరో ఎండ్ లో సాయి సుదర్శన కూడా ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేశాడు. వీరిద్దరూ చకచకా పరుగులు చేయడంతో స్కోరు బోర్డు కాస్త వేగంగానే సాగింది. ఈక్రమంలో కెరీర్ లో ఏడో సెంచరీని జైస్వాల్ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్ లో సెంచరీ వైపు దూసుకెళుతున్న సుదర్శన్ ను చక్కని బంతితో వర్రీకన్ ఎల్బీగా ఔట్ చేశాడు. దీంతో రెండో వికెట్ కు నమోదైన193 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఇక జైస్వాల్ మాత్రం జోరు కొనసాగిస్తూ 150 పరుగుల మార్కును కూడా చేరుకున్నాడు. మరో ఎండ్ లో గిల్ కూడా సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. వీరిద్దరూ అబేధ్యమైన మూడో వికెట్ కు 67 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇక పస లేని బౌలింగ్ తో వెస్టిండీస్ ఏమాత్రం ప్రమాదకరంగా కనిపించలేదు. కేవలం వర్రీకన్ మాత్రమే పిచ్ కు తగినట్లుగా బౌలింగ్ చేయగా, మిగతా వారు ఘోరంగా విఫలం అయ్యారని చెప్పుకోవచ్చు. సాయి సుదర్శన్ తన తొలి టెస్టు సెంచరీకి కేవలం 13 పరుగుల దూరంలో ఆగిపోయాడు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ వారికన్ వేసిన బంతిని అర్థం చేసుకోలేక అతను ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. 87 పరుగుల వద్ద అవుట్ కావడంతో సుదర్శన్ చాలా నిరాశ చెందాడు. అయితే, ఇక్కడ ఒక ఆసక్తికరమైన ట్విస్ట్ ఉంది.. సుదర్శన్‌ను అవుట్ చేసింది, అంతకుముందు అతనికి లైఫ్ ఇచ్చిన ప్లేయరే. సాయి సుదర్శన్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌తో కలిసి అద్భుతమైన పార్టనర్ షిప్ నెలకొల్పాడు. ఈ ఇద్దరు యంగ్ బ్యాటర్లు కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 193 పరుగులు జోడించారు. సుదర్శన్ తన బ్యాటింగ్‌తో ఆకట్టుకొని, తన టెస్ట్ కెరీర్‌లో రెండవ హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అతను కేవలం 87 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీ మార్క్‌ను చేరుకున్నాడు. ఈ భాగస్వామ్యం కారణంగా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో పటిష్టమైన స్థితికి చేరుకుంది. సాయి సుదర్శన్ ఈ ఇన్నింగ్స్‌లో సెంచరీ చేయలేకపోయినా, అతని బ్యాటింగ్‌లో మెరుగైన టెక్నిక్ స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా, అతను హాఫ్ సెంచరీ మార్క్ చేరుకునే వరకు ఒక్క తప్పు షాట్ కూడా ఆడకుండా జాగ్రత్త పడ్డాడు. అహ్మదాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో విఫలమైన తర్వాత, సుదర్శన్ ఢిల్లీ టెస్టుకు ముందు తన బ్యాటింగ్ టెక్నిక్‌పై గట్టిగా పనిచేశాడు. అతని సీనియర్ కో ప్లేయర్ శుభ్‌మన్ గిల్ సుదర్శన్‌కు స్పెషల్ గా ట్రైనింగ్ ఇచ్చి, అతని టెక్నిక్‌ను మెరుగుపరచడంలో సహాయపడ్డాడు. గిల్ ఇచ్చిన ఈ విలువైన సలహా సుదర్శన్‌కు బాగా ఉపయోగపడింది. అందుకే ఈ మ్యాచ్‌లో అతను ఇంత అద్భుతమైన ఇన్నింగ్స్‌ను ఆడగలిగాడు.

## ఐపీఎల్ వేలానికి నవంబరు 15వరకు గడువు



క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ఏడాదికి గాను వేలం డిసెంబర్‌లో జరగనుంది. డిసెంబరు 13 లేదా 15 తేదీల్లో మినీ వేలం జరగనున్నట్లు బీసీసీఐ వర్గాల నుంచి సమాచారం లీక్ అయ్యింది. అయితే ఫ్రాంచైజీ ఓనర్లతో బీసీసీఐ చర్చించిన తర్వాత ఓ తేదీని ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఐపీఎల్ పాలకమండలి మాత్రం ఐపీఎల్ వేలానికి ఇంకా ముహూర్తం ఖరారు చేయలేదు. అయితే గత రెండు సీజన్లలో జరిగినట్లుగా వేలాన్ని విదేశాల్లో నిర్వహించే అవకాశం ఈసారి లేనట్టుగా తెలుస్తోంది. 2023లో దుబాయ్, 2024లో సౌదీ అరేబియాలోని జెడ్డాలో ఈ ఐపీఎల్ వేలాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే 2026 ఏడాదికి గానూ, 2025లో మినీ వేలాన్ని స్వదేశంలోనే నిర్వహించాలని సమాలోచనలు చేస్తుంది భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ). ఈ క్రమంలో ఐపీఎల్ ఫ్రాంచైజీలు తమకు కావాల్సిన ఆటగాళ్లను నవంబరు 15లోపు రిటైన్ చేసుకునేందుకు వెసులుబాటు కల్పించినట్లు సమాచారం. ఆ తేదీ నాటికి ప్రస్తుతం తమ దగ్గర ఉన్న ఆటగాళ్ల వివరాలు, రిటైన్ ఆటగాళ్లు, వదిలేస్తున్న క్రికెటర్ల వివరాలను ఆ డెడ్‌లైన్ లోపల టీమ్ మేనేజ్‌మెంట్ బీసీసీఐకి సమర్పించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మినహా మిగిలిన జట్లలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. మినీ వేలంలోకి కొందరు ఆటగాళ్లు రానున్నారని విశ్వసనీయ సమాచారం. వారిలో దీపక్ హుడా, విజయ్ శంకర్, రాహుల్ త్రిపాఠి, శామ్ కరన్, సీఎస్కే ఆటగాడు డేవాన్ కాన్వే వంటి వారు ఉన్నారట. సీఎస్కే ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో ఆ జట్టు పర్స్ వాల్యూలో రూ. 9.75 కోట్లు జమ చేస్తారు. ఈ డబ్బుతో కొత్త వారిని కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఉంది. రాజస్థాన్ రాయల్స్ జట్టు నుంచి కెప్టెన్ సంజూ శాంసన్ తప్పుకుంటున్నారని సమాచారం. అలానే స్పిన్నర్లు వానిందు హసరంగా, మహీష్ తీక్షణ కూడా వేలంలోకి రానున్నారు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి టి నటరాజన్, మిచెల్ స్టార్క్, ఆకాశ్ దీప్, మయాంక్ యాదవ్, డేవిడ్ మిల్లర్ వంటి వాళ్లని కూడా జట్టు వదులుకోనుంది. కానీ, వీటిపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు.

## కోహ్లి, గంగూలీ రికార్డులు బ్రేక్ చేసిన యశస్వి జైస్వాల్

భారత యువ క్రికెట్ సెన్సేషన్ యశస్వి జైస్వాల్ మరోసారి అద్భుతం చేశాడు. ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. ఈ సెంచరీతో అతను ఒకే దెబ్బకు రెండు అరుదైన రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. ముఖ్యంగా, అత్యంత వేగంగా 3000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేసిన భారత క్రికెటర్ల జాబితాలో విరాట్ కోహ్లి, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టి చరిత్ర సృష్టించాడు.వెస్టిండీస్‌తో ఢిల్లీలో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న భారత జట్టుకు ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ శుభారంభం అందించారు. రాహుల్ (38) స్టంప్ అవుట్ అయినప్పటికీ, జైస్వాల్ ఆ తర్వాత వచ్చిన యువ బ్యాటర్ సాయి సుదర్శన్‌తో కలిసి అద్భుతంగా ఆడాడు. వీరిద్దరూ కలిసి 55 ఓవర్ల ఆట ముగిసే సమయానికి 150 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఇన్నింగ్స్‌లోని 51వ ఓవర్ తొలి బంతికి రెండు పరుగులు తీసి జైస్వాల్ తన 7వ టెస్ట్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. సెంచరీ తర్వాత అతను తన చేతులతో హృదయాన్ని చూపిస్తూ సెలబ్రేట్ చేసుకోవడం సోషల్ మీడియాలో వైరల్ అయింది.ఈ ఇన్నింగ్స్‌లోనే యశస్వి జైస్వాల్ అంతర్జాతీయ క్రికెట్‌లో 3000 పరుగుల మైలురాయిని కూడా చేరుకున్నాడు. కేవలం 71 ఇన్నింగ్స్‌లలో ఈ మార్క్‌ను చేరుకోవడం ద్వారా అతను అరుదైన రికార్డు సృష్టించాడు. అత్యంత వేగంగా 3000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేసిన భారతీయ బ్యాటర్లలో జైస్వాల్ ఇప్పుడు సునీల్ గవాస్కర్ (69 ఇన్నింగ్స్‌లు) తర్వాత రెండవ స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో అతను సౌరవ్ గంగూలీ (74 ఇన్నింగ్స్‌లు), విరాట్ కోహ్లీ (80 ఇన్నింగ్స్‌లు) వంటి దిగ్గజాల రికార్డులను ఒకే దెబ్బకు బద్దలు కొట్టాడు. జైస్వాల్‌కి ఇది 48వ టెస్ట్ ఇన్నింగ్స్ కాగా, ఓవరాల్‌గా 7వ టెస్ట్ సెంచరీ. అతని అంతర్జాతీయ కెరీర్‌లో వన్డేల్లో 15 పరుగులు, 22 టీ20 ఇన్నింగ్స్‌లలో 723 పరుగులు, ఒక టీ20 సెంచరీ ఉన్నాయి.యశస్వి జైస్వాల్‌కు ఈ సంవత్సరం (2025) టెస్ట్ క్రికెట్‌లో చాలా అద్భుతంగా సాగుతోంది. ఇది ఈ ఏడాదిలో అతను సాధించిన మూడవ టెస్ట్ సెంచరీ. గతంలో అతను ఈ ఏడాది జూన్-జూలైలో ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో రెండు సెంచరీలు నమోదు చేశాడు. అలాగే, భారత్‌లో ఆడిన టెస్టుల్లో కూడా ఇది అతని మూడవ సెంచరీ. 2024 ఫిబ్రవరిలో ఇంగ్లాండ్‌పై ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో 209 పరుగులు, సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో 214 పరుగులు చేసి రెండు డబుల్ సెంచరీలు కూడా నమోదు చేశాడు. జైస్వాల్ అసాధారణమైన ఫామ్ భారత క్రికెట్‌కు శుభసూచకంగా మారింది.



## రోడ్డు ప్రమాదంతో నా జీవితం పూర్తిగా మారింది

**ఆ రోజులను తలుచుకోవడమే కష్టంగా ఉంది**
**ఆ బాధను భరించలేక చచ్చిపోవాలనుకున్నా**
**పలుమార్లు ఆత్మహత్యాయత్నం చేశా..**
**సౌతాఫ్రికా మహిళా ఓపెనర్ టాజ్మిన్ బ్రిట్స్ భావోద్వేగం**

జీవితంలో ఎదురైన అనూహ్య ఘటనతో చచ్చిపోవాలనుకున్నానని, పలుమార్లు ఆత్మహత్యాయత్నం కూడా చేశానని సౌతాఫ్రికా మహిళా ఓపెనర్ టాజ్మిన్ బ్రిట్స్ తెలిపింది. 2011లో జరిగిన కారు ప్రమాదంతో తన జీవితం ఒక్కసారిగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్ 2025లో టాజ్మిన్ బ్రిట్స్ అసాధారణ ప్రదర్శన కనబరుస్తోంది.భారత్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో టాజ్మిన్ బ్రిట్స్(0) విఫలమైనా.. న్యూజిలాండ్‌పై భారీ శతకం సాధించింది. గత 6 వన్డేల్లో 4 సెంచరీలతో సూపర్ ఫామ్‌లో ఉంది. మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా ఏడు సెంచరీలు చేసిన బ్యాటర్‌గా మెగ్ లానింగ్‌తో సహా పలు రికార్డులను బద్దలుకొట్టింది. అయితే టాజ్మిన్ బ్రిట్స్ క్రికెట్ జర్నీ విభిన్నమైనది.వాస్తవానికి ఆమె అథ్లెటిక్స్ కెరీర్‌ను ఎంచుకుంది. జావెలిన్ త్రోయర్‌గా 2012 లండన్ ఒలింపిక్స్‌కు సిద్ధమైంది. 16 ఏళ్ల వయసులోనే ప్రపంచ అథ్లెటిక్స్ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో బంగారు పతకం సాధించింది. 2010 అథ్లెటిక్స్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం గెలిచి ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. కానీ లండన్ ఒలింపిక్స్‌కు కొన్ని నెలల ముందు బ్రిట్స్ ఘోర కారు



ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. హిప్,పెల్విస్ ఎముకలు విరిగిపోయాయి. దాంతో ఆమె రెండు నెలల పాటు ఆసుపత్రిలోనే గడపాల్సి వచ్చింది. ఈ ప్రమాదం కారణంగా తన ఒలింపిక్ కల చెదిరింది. రోడ్డు ప్రమాదంలో అచేన స్థితిలో ఉన్న ఆమెను చూసి నడవడం కూడా కష్టమని అంతా అనుకున్నారు. కానీ ఓ స్నేహితుడి సూచనతో సరదాగా క్రికెట్ ఆడటం ప్రారంభించిన ఆమె.. ఆ తర్వాత కెరీర్‌గా ఎంచుకుంది. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసి పరుగుల మోత మోగిస్తుంది. తాజాగా మాజీ క్రికెటర్ అంజుమ్ చోప్రాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన జీవిత ప్రయాణాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురైంది.'రోడ్డు ప్రమాదంతో నా జీవితం పూర్తిగా మారిపోయింది. ఆ రోజులను తలుచుకోవడమే కష్టంగా ఉంది. ఆ బాధను భరించలేక చచ్చిపోవాలనుకున్నాను. పలుమార్లు ఆత్మహత్యాయత్నం కూడా చేశాను. నిరంతరం నన్ను ఆత్మహత్య ఆలోచనలు వెంటాడేవి. కానీ నాకు నా తల్లిదండ్రులు అండగా నిలిచారు. ముఖ్యంగా మా అమ్మ నేను కోలుకోవడంలో కీలక పాత్ర పోషించింది. అయితే అది అంత సులువుగా జరగలేదు. ఓ రోజు నేను బార్‌లో కూర్చున్నప్పుడు నార్త్ వెస్ట్ క్రికెట్ కోచ్.. మహిళా క్రికెటర్ల కోసం వెతుకుతూ మా వైపు వచ్చాడు. నా ఫ్రెండ్స్ వెంటనే నేను క్రికెట్ ఆడుతానని ఆయనతో చెప్పారు. ఆ సమావేశం నా జీవితాన్ని మలుపు తిప్పింది. అయితే క్రికెట్‌లోకి వచ్చే ముందు నేను మళ్లీ జావెలిన్ త్రోయర్‌గా రాణించేందుకు ప్రయత్నించాను. కానీ ఆ దేవుడు నా విధిరాతలో క్రికెటర్ కావాలని రాసాడేమో.. అందుకే జావెలిన్ త్రోయర్ కావాల్సిన నేను క్రికెటర్ అయ్యాను.'అని టాజ్మిన్ బ్రిట్స్ చెప్పుకొచ్చింది. జీవితంలో ప్రతీ ఒక్కరికి రెండో ఛాన్స్ లభిస్తుందని, ఆ అవకాశం కోసం ఎదురు చూడాలని బ్రిట్స్ జీవిత ప్రయాణం సూచిస్తోంది.


11-10-25 Samayam_Layout 1 10/11/2025 3:03 AM Page 12



# 500 కోట్ల క్లబ్‌లో కాంతారా




రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మరో ఘనతను సొంతం చేసుకుంది. విడుదలైన 9 రోజుల్లోనే రూ.500 కోట్ల క్లబ్‌లో స్థానం సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా సాధించిన వసూళ్లను తెలుపుతూ నిర్మాణసంస్థ తాజాగా పోస్టర్ విడుదల చేసింది. వరల్డ్ వైడ్‌గా రూ.509 కోట్లు సాధించినట్లు తెలిపింది. ఇప్పటికే పలు సినిమాల రికార్డులు తిరగరాసిన 'కాంతార 1'.. ఇప్పుడు 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన రెండో సినిమాగా నిలిచింది. త్వరలోనే మొదటి స్థానంలోకి వెళ్లే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ ఏడాదిలో విడుదలైన 'ఛావా' రూ.600 కోట్లతో అత్యధిక వసూళు సాధించిన చిత్రాల వరుసలో టాప్‌లో ఉంది. 'కాంతార 1' థియేటర్‌లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. దీంతో ఈ రికార్డును మరికొన్ని రోజుల్లోనే బీట్ చేసి టాప్‌వన్‌లో నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సినిమా విజయం సాధించడంతో రిషబ్ వరుస ఇంటర్వ్యూలతో దీన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇండస్ట్రీలో ఎంతోమంది టాలెంటెడ్ దర్శకులు ఉన్నారు. వారందరితో పోలిస్తే నేను చిన్న పిల్లాడిని. కానీ, వాళ్లందరూ కాంతారపై ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఈ విజయం నా బాధ్యతను రెట్టింపు చేసిందని చెప్పారు.




## జక్కన్న పుట్టిన రోజు

### మరో అద్భుతం త్వరలోనే అంటూ మహేశ్ విషెస్

టాలీవుడ్‌కు ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన దర్శకుడు.. ఆర్‌ఆర్‌ఆర్‌తో తెలుగు చలనచిత్ర పరిశ్రమను అంతర్జాతీయంగా అందలం ఎక్కించిన దర్శక ధీరుడు రాజమౌళి. అక్టోబర్10న జక్కన్న పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఒక స్పెషల్ ఫొటోతో విషెస్ చెప్పారు. రాజమౌళితో దిగిన ఫొటో పంచుకున్న మహేశ్.. 'ఇండస్ట్రీలో ఉన్న ఒకేఒక్క దర్శకధీరుడు రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు తెరకెక్కించేవన్నీ అద్భుతాలే. మీ నుంచి మరో అద్భుతం త్వరలోనే రానుంది' అని రాసుకొచ్చారు. అందులో మహేశ్ ఎస్‌ఆర్‌ఎంబి29 లుక్‌లో ఉండడంతో ఈ ఫొటో వైరల్ అవుతోంది. ప్రస్తుతం మహేశ్ - రాజమౌళిల కాంబినేషన్‌లో ఈ మూవీ తెరకెక్కుతోంది. భారీస్థాయిలో రానున్న ఈ ప్రాజెక్ట్‌కు 'వారణాసి' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నవంబర్ 16న దీన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం. ఇందులో మహేశ్ సరసన ప్రియాంకచోప్రా కథనాయికగా నటించనున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు.

## రాజాసాబ్‌లో మాస్ లుక్‌లో ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించే సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న సంగతి తెలిసిందే. కల్కి సూపర్ హిట్ తర్వాత చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు మన డార్లింగ్. కాగా ఈ మూవీ లిస్ట్ లో రాజసాబ్ మూవీ పై భారీ అంచనాలు ఉన్నాయి. డైరెక్టర్ మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త లుక్ లో కనిపించనున్నారు. ఇప్పటికే చిత్ర బృందం కొన్ని పోస్టర్లు, గ్లింప్స్ విడుదల చేసి ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ప్రభాస్ కి సంబంధించిన ఓ కొత్త వీడియో ట్రెండింగ్ అవుతుంది. ఇందులో ప్రభాస్ మాస్ లుక్ లో తలపాగ.. రంగు రంగుల డ్రెస్సింగ్ తో స్టెప్ లేస్తు కనిపించారు. ప్రజంట్ ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది



## ఓటిటిలోకి కిష్కింధపురి



బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి' కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందింది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జీ5 వేదికగా అక్టోబర్ 17 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దీని ఓటీటీపై కొన్ని రోజులుగా ఎన్నో తేదీలు సోషల్ మీడియాలో షేర్ అయ్యాయి. ఇప్పుడు జీ5 ఈ తేదీని అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 17 సాయంత్రం 6 నుంచి ఈ సినిమా ఓటీటీలోకి అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది. అలాగే అక్టోబర్ 19 సాయంత్రం జీ టీవీలో దీన్ని ప్రదర్శించనున్నట్లు తెలిపింది. రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునేవాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989లోనే పాడుబడిన స్టేషన్ అది. సువర్ణమాయలోకి అడుగుపెట్టిన 11 మందిలో ఎవరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. మరి ఆ చిన్నారిని రక్షించాడా? మిగిలినవాళ్ల పరిస్థితి ఏమిటి? అసలు ఆ వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలా మారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లిన వాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ.



## వర్కింగ్ అవర్స్ కారణంగా భారీ ప్రాజెక్ట్‌లకు దూరం

### దీపికపై ఆరోపణల నేపథ్యంలో సంచలన కామెంట్స్

కల్కి 2 నుంచి ఔట్ అయ్యాక దీపికా పడుకొణె ఏదో విషయంలో ఈ మధ్య వార్తల్లో ఉంటున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారని అగ్ర కథానాయిక దీపికా పడుకొణె అన్నారు. వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె భారీ ప్రాజెక్ట్‌ల నుంచి వైదొలిగారని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై ఎట్టకేలకు తాజాగా ఆమె స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒక ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బందిపెట్టే వాటిని అంగీకరించను. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది సూపర్‌స్టార్‌లు, అగ్ర హీరోలు ఎన్నోఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేం రహస్యం కాదు. కానీ, ఇన్నేళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే మొత్తం విషయం తప్పదోవ పడుతుంది. అందుకే వాళ్ల పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ, చాలామంది హీరోలు 8 గంటలే పని చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు.. వారిలో చాలామంది సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే షూటింగ్‌లలో పాల్గొంటారు. వారాంతాల్లో పని చేయరని తెలిపారు. న్యాయంగా పోరాటం చేస్తున్న కారణంగా మీరు ఇబ్బందిపడ్డారా అని అడిగిన ప్రశ్నకు దీపిక స్పందించారు. నేను దీన్ని చాలాసార్లు ఎదుర్కొన్నాను. ఇది కొత్తేం కాదు. దీన్ని ఎలా వెల్లడించాలో కూడా నాకు తెలియడం లేదు. ఎన్నో పోరాటాలను నిశ్శబ్దంగా ఎదుర్కొన్నాను. కానీ, కొన్ని కారణాల వల్ల అవి బహిరంగంగా మారతాయి. నేనెప్పుడూ దేనిపైనా స్పందించను. నిశ్శబ్దంగా యుద్ధాలను చేయడం మాత్రమే నాకు తెలుసు. అలా చేస్తేనే అది గౌరవంగా, హుందాగా ఉంటుంది' అని దీపిక సమాధానమిచ్చారు.

## రామ్..ఆంధ్రా కింగ్



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, దర్శకుడు మహేష్ బాబు పి కాంబోలో తెరకెక్కుతున్న యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్. ఇందులో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తుండగా, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణెలిష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమాకి వివేక్ / మెర్విన్ సంగీతం అందిస్తుండగా. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ఇక ఈ సాంగ్ రిలీజ్ అయిన కొద్ది సేపటికే ట్రెండింగ్ అయింది కూడా. ఇటీవల ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 28న రిలీజ్ చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ 'మైత్రీ మూవీ మేకర్స్' అనౌన్స్ చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేసింది.. ' ఈ ఏడాది మీ జీవితాన్ని బిగ్ స్క్రీన్‌పై తిరిగి చూడడానికి రెడీగా ఉండండి. ఆంధ్ర కింగ్ తాలూకా నవంబర్ 28న గ్రాండ్ రిలీజ్' అంటూ రాసుకొచ్చారు. అలాగే తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో అప్ డేట్ వచ్చింది.. మేకర్స్ ఈ మూవీ టీజర్ రిలీజ్ వివరాలను వెల్లడించారు. అక్టోబర్ 12న విడుదల కాబోతున్న టీజర్‌లో రామ్, భాగ్యశ్రీ మధ్య ఉండే సీన్ సినిమాటిక్ థీమ్‌ను హైలైట్ చేసేలా ఉన్నయట. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు ప్రేక్షకుల్ని ఆకట్టుకోగా.. మరి టీజర్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**